సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 23 అక్టోబర్ 2024 : పేజీలు 8

# సామాన్య ప్రజలను బురిడీ కొట్టిస్తున్న బుక్కపట్నం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్



జమ్మలమడుగు రూరల్, మేజర్ న్యూస్: జమ్మలమడుగు సబ్ డివిజన్ కొండాపురం మండలం బుక్కపట్నం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ విధులు నిర్వహిస్తున్న ప్రసాదరావు కొండాపురం మండలం యనమ్మ చింతల గ్రామానికి చెందిన దీన్నే బాలజీవ అనేటువంటి వ్యక్తి పత్రాలను తనక పెట్టి ఐదు లక్షల రూపాయల అప్పుగా తీసుకొని ఒక నెల తర్వాత చెల్లిస్తామని తెలియజేసి 18 నెలలు అవుతున్నా ఇంతవరకు చెల్లించలేదని తన యొక్క ఇంటి పత్రాలను వెంటనే విడిపించాలని దీన్నే బలజీవ పోలీసులును కోరారు. పోలీసుల్ని వెంటనే న్యాయం చేస్తామని తెలియ జేశారు. దీన్నే బలజీవా మాట్లాడుతూ బుక్కపట్టణం ప్రసాదరావు ఇలా డబ్బుల కోసం తమకు డబ్బు ఆశ చూపించి మోసం చేస్తున్నారని ఇతని వల్ల నేను చాలా నష్ట పోయానని తనకు వెంటనే న్యాయం చేయాలని కోరారు.

## కళాశాలల నుంచి కలల సౌధం దాకా...

# యథేచ్ఛగా కబ్జాలు



కబ్జాకు గురైన తాళ్ళపాక చెరువు

“ ప్రభుత్వం ఏది ఉన్నా కాలేజోళ్ల ఆక్రమణలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. ఐఏఎస్ అధికారులను కూడా కొనేసి నచ్చిన భూములను కబ్జా చేసుకుంటూ పోతున్నారు. ఈ క్రమంలో రికార్డులు వాళ్లకు ఏ విధంగా అవసరమైతే ఆ విధంగా ఎప్పటికప్పుడు మారిపోతూ వచ్చాయి. అలా కుదరకపోతే ఆ రికార్డే లేకుండా చేసేవాళ్లు. ఈ పర్వానికి పరాకాష్ట ఏమిటంటే తాళ్లపాక గ్రామం 1079 సర్వే నెంబర్లోని 42 ఎకరాల చెరువును చెరువు తొట్టిగా చూపిస్తున్నారు. ఇలా రెవెన్యూ రికార్డులను రఫ్ నోట్ బుక్కుల లెక్క తయారు చేసి పారేస్తుంటే ఏ అధికారీ అభ్యంతరం చెప్పలేదు. ఏ ప్రభుత్వమూ అడ్డుకట్ట వేయలేదు. ”

## రెవెన్యూ రికార్డుల కన్నా రఫ్ నోట్ బుక్కులే నయం
## వాళ్లు రాస్తే రికార్డు.. గీస్తే ఎఫ్.ఎం.బి.

అన్నమయ్య ప్రతినిధి, మేజర్ న్యూస్ రాజంపేట మండలం తాళ్లపాక చెరువులో కట్టిన కాలేజీ “డీమ్డ్” యూనివర్సిటీగా రూపుదిద్దుకునే దాకా ఆ ప్రాంతంలో దశలవారీగా సాగిన వాళ్ల భూకబ్జాలకు మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులతోపాటు కింద నుంచి పైదాకా అంటే కలెక్టర్ల నుంచి సీసీఎల్ఏ కమీషనర్ల వరకు ఉన్న ఐఏఎస్ అధికారులు సంపూర్ణ సహకారం అందించారు. దీనికి నిలువెత్తు నిదర్శనం ఏమిటంటే తాళ్లపాక ప్రాంతానికి సంబంధించి పాత రికార్డులు సీసీఎల్ఏ లో కూడా అందుబాటులో లేవు. అత్యంత ఉన్నత స్థాయిలో ప్రయత్నిస్తే... ఆ రికార్డులను డాట్ ల్యాండ్స్ లో పడేశారని, ప్రభుత్వం చిత్తశుద్ధిగా గట్టి ప్రయత్నం చేస్తే తప్ప అవి బయటకు రావని తెలిసింది. ఒక్క అధికారులే కాదు ప్రజాప్రతినిధులు కూడా ఎమ్మెల్యేల నుంచి ముఖ్యమంత్రుల దాకా వాళ్లను ప్రోత్సాహించడమో, చూసీ చూడనట్టు పోవడమో చేశారు.

**అక్రమార్జనే పెట్టుబడి**

ఈ దుస్థితికి అంతటికీ మూలం నకిలీ స్టాంపుల్లో ఉంది. కబ్జాదారుడైన కాలేజీ యజమాని నకిలీ స్టాంపుల కుంభకోణం(తెల్గీ స్కాం)లో ఆంధ్రప్రదేశ్ కు “ప్రాతినిధ్యం” వహించాడు. అలా గడించిన వందలాది కోట్ల రూపాయలు అవసరమైన చోట వెదజల్లి వరుసబెట్టి అవసరమైన వాళ్లనందరినీ కొంటూ వచ్చాడు. దీంతో ఆయనకు మితిమీరిన విశ్వాసం ఏర్పడి కోర్టులను, ప్రభుత్వాన్ని కూడా కొనేస్తానని, తననెవరూ అడ్డుకోలేరని అనే స్థాయికి తీసుకెళ్లింది. ఆ దిశగా ప్రభుత్వంలో కీలకమైన నాయకులనో, వారి పీఏలనో కొనేసేవాడు. ఆయన లెవెల్ వేరని, స్థానిక రాజకీయ నాయకులు, 4లో

# గ్రామ సభలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## తహసిల్దార్ నజీర్ భాష



పులివెందుల రూరల్, మేజర్న్యూస్ : రైతులు తమ భూ సమస్యలపై గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల మండల పరిధిలోని రచ్చుమారి పల్లె గ్రామంలో తాసిల్దార్ నజీర్ అధ్య క్షతన తన సిబ్బందితో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామంలోని రైతులు పాల్గొని పలు భూ సమస్యలపై ఫిర్యాదులు దర ఖాస్తు రూపంలో వారి దృష్టికి తీసుకువెళ్లారు. వాటిలో భాగంగా ఒక రైతు కొప్పాల లక్ష్మీదేవి గోపాల్ వెంకట్రామిరెడ్డి కొప్పాల వెంకటలక్ష్మి లక్ష్మారెడ్డి కొప్పాల అన్నపూర్ణ రాగపు రెడ్డి పులివెందుల మండలం ఆర్ తుమ్మలపల్లి గ్రామపంచాయతీ రచ్చమారి పల్లె గ్రామానికి చెందిన వారు వృత్తిరీత్యా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే వారిని వారసత్వంగా సంక్రమించిన భూముల మీద ఆధారపడి జీవనం సాగించే వారమని, వివరాలకు వెళితే మా గ్రామానికి చెందిన చీమల రామకృష్ణారెడ్డి చీమల రామాంజనేయరెడ్డి వెంకటస్వామి అనువారు మా భూములైనటువంటి సర్వేనెంబర్ 158-7 (0.40) సెంట్లు 160-1(0.60) సెంట్లు, 102-16, (0.14 సెంట్లు) వెరసి మెత్తం 1.20 ఎకరముల మా భూమిని వారి పేరుమీద ఆక్రమంగా రెవెన్యూ వల్ల ల్యాండ్ నందు మార్పులు చేసి మా యొక్క భూములను దౌర్జన్యంగా 10 రికార్డులే తారుమారు చేసి గతంలో పనిచేసిన ఎమ్మార్వో మాధవ కృష్ణారెడ్డి ఈ భూ వివాదము కోర్టులో ఉండగా వారి పేరుమీద మార్చ డం జరిగిందన్న విషయాన్ని గ్రామసభ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లగా అధికారులు ఈ భూమి విషయంపై కోర్టులో ఉన్నదని జెసి దగ్గరికి వెళితే న్యాయం జరుగుతుందని, రైతు కుటుంబానికి తెలియ జేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ రహదారి (హైవే) ప్రయాణమంటే హడల్ ..!



వార్త 8లో

## ఆధార్ సెంటర్‌ల పరిశీలించిన ఎంపీడీవో



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆధార్ శిబిరాలను ఎంపీడీవో వెంకటరమణయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలమల్ల, మాలెపాడు, హనుమనగుత్తి, చిలమకూరు, చిన్న దండ్లూరు, నిడిజీవ్వి గ్రామాలలోని ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఆధార్ కార్డులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే ఆధార్ కేంద్రాల వద్దకు వెళ్లి సరి చేసుకోవాలని ఆయన సూచించారు.

## విద్యార్థులు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో మంగళవారం నాడు సమాజంలో రోజు రోజుకు పెరిగిపోతున్న నేర సంఘటనల గురించి వాటి వలన తలెత్తే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాన్ని కరస్పాండెంట్ డివిఎల్ రవీంద్రారెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ యస్.కే వల్లి ఆదేశాల మేరకు యన్.యస్.యస్(జాతీయ సేవా పథకం)యూనిట్ ఆధ్వర్యంలో సోమిరెడ్డి పల్లె గ్రామ సచివాలయం మహిళా సంరక్షకురాలు విజయ కుమారి నేతృత్వం లో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సమాజంలో చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని విద్యార్థి దశలో విద్యార్థులు ప్రపంచ జ్ఞాన సంపాదన పై మీ లక్ష్య ఉంచాలని సమాజంలో సరైన మార్గంలో పయనించాలని చట్టాలకు లోబడి తమ కార్యాచరణను రూపొందించుకోవాలని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని సమాజంలోని మంచి చెడును గ్రహించి ముందుకు వెళ్లాలని తెలుపుతూ ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్‌ల గురించి వారు తెలియజేశారు ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మండ్లపాటి చంద్ర శేఖర్,అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ స్వప్న, శారద,కుమారి,తులసి,జగన్,సందీప్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వి.కొత్తపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



వేముల, మేజర్ న్యూస్: వేముల మండలంలోని స్థానిక వేముల వి కొత్త పల్లి గ్రామం నందు మంగళవారం మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆర్ ఏస్ కే కేంద్రంలో పొలం పిలుస్తోందిను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా శనగ విత్తనాల పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. వి.కొత్తపల్లి రైతు సేవా కేంద్రంలో నిల్వ ఉంచిన సెనగ విత్తనాల నాణ్యతను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రబీలో శనగ సాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు శఈ కార్యక్రమంలో వి కొత్తపల్లి ఎంపీఈవో లక్ష్మీదేవి, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థినిల సమస్యల పరిష్కారానికి కృషి

### టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించిన టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, స్కూల్లో పిల్లలకు ఆహారం విద్య వసతులు ఎలా ఉన్నాయో విద్యార్థులను అడిగి తెలుసుకోటం జరిగింది, హాస్టల్ లో మినరల్ వాటర్ ప్లాంట్ పాతబడి పోయిందని మండల అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లడంతో దాని ప్లేస్‌లో నూతన ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం మండల అధ్యక్షులు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకు రావాలని, సూచించారు ,పిల్లలు బాగా చదివి స్కూలుకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్, నాగయ్య, శ్రీను పాల్గొన్నారు.

## త్రాగునీరు రాక ఇబ్బందులు పడుతున్న దళితవాడ



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేటలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు మాలవాడలో గత మూడు రోజుల నుండి కుళాయిలకు త్రాగునీరు రాకపోవడంతో గ్రామంలోని ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పుల్లూరు గ్రామ ప్రజలు మాట్లాడుతూ అధికారులకు మరియు పాలకులకు త్రాగునీరు సమస్యను పలుమార్లు వారికి విన్నవించుకున్న ఫలితం శూన్యమని గ్రామంలోని పలువురు ప్రజలు వాపోతున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పుల్లూరు మాలవాడలోని తాగునీరు సమస్యను తక్షణమే పరిష్కరించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి



కడప రూరల్, మేజర్‌న్యూస్: ఎప్పటికప్పుడు రక్తం దానం చేయ డం వల్ల శరీరంలోకి నూతన రక్తం ఉత్పత్తి అవుతుందని, దాని ద్వారా రోగాలు రావని మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు రక్తదానం ఎంతో ఉపయో గకరమని, రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ అన్నారు.మంగళవారం కడప రిమ్స్ బ్లడ్ బ్యాంక్ నందు ప్రసాద్ తన మిత్రులతో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, గర్భవ తులైన మహిళలకు రక్తహీనత అధికంగా ఉంటుందని దాన్ని అధికమించడానికి తగినంత పోషక ఆహారం లేక పోవడం వల్ల అధిక శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. అంతే కాకుండా పౌష్టిక ఆహార లోపంతో బరువు తక్కువ బిడ్డలకు జన్మనిస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో మోహన్ ,పవన్ కుమార్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా గొర్రెల, మేకలకు నులి పురుగులు మందుల పంపిణీ



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: అక్టోబర్ 16 - 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా గొర్రె, మేకలకు నులిపురుగులు నివారణ కార్యక్రమం జర్గుతున్నది. దీనిలో భాగంగా బొమ్మేపల్లి మరియు పోన్నతోటలో మందులు పంపిణి చేయడం జరిగింది. మండలంలోని అందరు జీవాల పోషకులు కూడ ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, జమ్మలమడుగు డాక్టర్ జాన్ సుధాకర్, పశు సహాయకులు టి క్రాంతి, మహమ్మద్ పాల్గొన్నారు.

# ముద్దనూరులో డెంగీ జ్వర లక్షణాల వాతావరణం

### మంగళవారం మరొకరికి డెంగీ లక్షణాలు జ్వరం

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు పట్టణంలోని ఆరవ వార్డులో డెంగీ జ్వర లక్షణాల వాతావరణం కనిపిస్తోంది. కేవలం రెండు రోజుల్లో ముగ్గురికి డెంగ్యూ లక్షణాల జ్వరాలు రావడం జరిగింది.సోమవారం ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయగా ఇద్దరికీ డెంగ్యూ లక్షణాలతో కూడుకున్న జ్వరాలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం కూడా మరొకరికి ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయగా డెంగ్యూ లక్షణాలు ఉండే జ్వరం సోకినట్లు గుర్తించారు. దీంతో కేవలం ఈ రెండు రోజుల్లోనే ముగ్గురికి డెంగ్యూ లక్షణాల జ్వరాలు సోకినట్లు అయింది. గత్రాగునీరు రాక ఇబ్బందులు పడుతున్న దళితవాడ లో కూడా ఈ వార్డులో ఉన్న వారికే డెంగ్యూ లక్షణాల జ్వరాలు రావడం తెలిసిందే. ఇప్పటిదాకా ఈ ఆరవ వార్డులో ఏడు మందికి డెంగ్యూ జర లక్షణాలు కనిపించినట్లు తెలుస్తోంది. ఈ ఆరో వార్డు జ్వరాల వార్డుగా మారి, జ్వరాల వాతావరణం ఏర్పడినట్లు స్థానికులు అంటున్నారు .కొందరికి వైరల్ ఫీవర్లు రాగా, మరికొందరికి డెంగ్యూ జ్వర లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఈ జ్వరాలు ఒకరి తర్వాత మరొకరికి వస్తూనే ఉన్నాయి. కొందరు స్థానికు భయపడిపోతున్నారు. త్వరగా ఈ జ్వరాలు అందరికీ తగ్గిపోవాలన్నా ఆశాభావం స్థానికుల్లో వ్యక్తం అవుతుంది. ఆ మేరకు ప్రజలు కోరుకుంటున్నారు.

NAME CHANGE

Myself lingadhari suneel ucil emp.Id no:35091, S/o lingadhari daveedu age 39years door no. 3-5 Jangamreddy palle village post simhadripuram mandalam kadapa district Andhra Pradesh, i am working in instrument department in ucil tummalapalle project. My wife name is entered in service registered lingadhari Arogyamma but my wife name is considered as a NAGURU. AROGYAMMA all certificates (ssc and Aaadhar... etc)

# యువత తమ గోల్స్ వైపు అడుగులు సాధించాలి

## సయ్యద్ మెహతాజ్ బేగం



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్): సయ్యద్ మెహతాజ్ బేగం విలేకరులతో మాట్లాడుతూ నేటి యువతరం తమ గోల్స్ వైపు అడుగులు సారించాలని ఏ దేశ పురోగతి అయిన ఆ దేశ యువతపైనే ఆధారపడి ఉంటుందని యువశక్తికి మించిన శక్తి ఈ భూమండలంలో ఏదీ లేదనేది వాస్తవం. దేశాభి వృద్ధిలో, పురోగతిలో యువత కీలక పాత్ర పోషించాలని ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న దేశం మనది. మన దేశానికి ఇదే అతిపెద్ద వనరు. యువత బాగుంటే దేశం బాగుంటుంది. యువత ప్రగతిపథంలో దూసుకెళ్తే దేశం అన్నిరంగాల్లోనూ అగ్రగామిగా నిలబడుతుంది. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్రసంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం. నా నమ్మకం, ఆశ అంతా యువత పైనే' అని స్వామి వివేకానంద అన్నట్లుగా సమాజ అభ్యుదయానికి సంకల్పం తీసుకోవాలి. మొదటగా యువత తమ గోల్స్‌ను సెట్ చేసుకోవాలని ఆ తర్వాత ఆ గోల్స్‌ని రీచ్ అయ్యే ప్రణాళికను రూపొందించుకోవాలని ఆ ప్రణాళికను అమలు చేసే సాధనాలను సమకూర్చుకొని ముందుకు సాగాలని తద్వారా యువత సక్సెస్ వైపు అడుగులు పడతాయని. ఎప్పుడైతే యువత సక్సెస్ అవుతుందో అప్పుడే దేశం కూడా అభి వృద్ధి పదం వైపు ముందుకు నడుస్తుంది. చదువుకున్న వాళ్ళకి విడమర్చి చెప్పాలి సిన అవసరం ఉండదు. ఎందుకంటే వాళ్ళు విద్యావంతులు కాబట్టి. చదువు లేని వాళ్ళకి విడమర్చి, అర్థం అయ్యేలా చెప్పాలి. ఎందుకంటే వాళ్ళు విద్యావంతులు కారు కాబట్టి. ఇప్పుడు ఉన్న సమాజంలో చదువులేని వాళ్లే సంస్కారంగా ఉంటున్నారు. చదువుకున్న వాళ్ళు సంస్కారం కూడా తెలియటలేదు. పిల్లలు ఏ తప్పు చేసినా ముందు పిల్లలను అనరు. వాళ్ళని కన్న తల్లిదండ్రులను అంటారు. పెంపకం సరిగా ఉంటే పిల్లలు ఇలా ఎందుకు ఉంటారు అని ఇక్కడ తప్పు యువతదే, ఎందుకంటే తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా పెంచుతారు. యువతలో కొంత మంది ఉంటారు. వాళ్ళు చెడిపోయేది కాకపక్కని వాళ్ళని కూడా చెడగొడతారు. చెడగొట్టేదేవాళ్లే. చెడిపోవాలనుకుంటే మీరు ఒక్కరే చెడిపోండి. పక్కని వాళ్ళని చెడగొట్టకండి. పక్కన వాళ్ళని చెడగొట్టే హక్కు మీకు లేదు. యువత మంచి పనులు చేస్తే సమాజంలో కూడా మార్పులు వస్తాయి. వాళ్ళని చూసి పెద్ద వాళ్ళు కూడా మారతారు. మనము చేసే మంచి పని మనకి మంచి అనిపిస్తే చాలు. అది వేరే వాళ్ళకి నచ్చాలిసిన అవసరం లేదు. మనం చేసిన మంచి పనిని పది మంది గుర్తిస్తే చాలు కొంతమంది యువత భయపడుతూ ఉంటారు. భయాన్ని పోగొట్టు కోవాలి. ఎంతకాలం అని భయపడుతూ ఉంటాము. భయాన్ని తరిమి కొట్టండి. మంచి చేయక పోయి నాపర్వాలేదు కానీ చెడువైపు మాత్రం నిలబడకండా ఉండాలని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు వైపు నుంచి హైదరాబాద్ వెళుతున్న సీఎంఆర్ ఎక్స్ప్రెస్ ప్రైవేటు బస్సు నలుగురు మృతి చెందారు ముగ్గురు గాయాలయ్యాయి. అన్నమయ్య జిల్లా దేవపట్ల పంచాయతీ వంగమల్ల వారి పల్లి వద్ద కుటుంబంలోని వ్యక్తి చనిపోవడంతో దహన సంస్కారాలు అనంతరం తిరిగి ఆటోలో వస్తున్న సమయంలో ఆటోను బస్సు ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు మృతి చెందారు. ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. మృతి చెందిన నలుగురిని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలైన ముగ్గురిని మహల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి మేరుగైన వైద్యం కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మృతి చెందిన వారి వివరాలు 1.ఖాదరవల్లి 35కలికిరి మండలం చంద్ర వారిపల్లి పంచాయతీ దూదేకులపల్లి, 2. నూరుల్లా 32 నిలిమంద, 3. బుజ్జమ్మ 60 చెండావారిపల్లి పంచాయతీ దూదేకులపల్లి, 4. పకీరమ్మ 65 నెల్లిమందగా మృతి చెందిన వారిని పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఇన్స్పెక్టర్ గురునాథ్ సబ్ ఇన్స్పెక్టర్ రామాంజ నేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దాడి కేసులో ముగ్గురు అరెస్టు ...కారు స్వాధీనం

### విలేకరుల సమావేశంలో డిఎస్పీ క్రిష్ణమోహన్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో గత ఆదివారం ముగ్గురు వ్యక్తులు రెండు హెయిర్ సెలూన్ షాపుల పై దాడులు చేశారని వారిని రెండు రోజుల్లో పట్టుకున్నట్లు డిఎస్పీ క్రిష్ణమోహన్ తెలిపారు. మంగళవారం నాడు రాయచోటి అర్బన్ పోలీసు స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డిఎస్పీ క్రిష్ణమోహన్ మాట్లాడుతూ రాయచోటి పట్టణ అర్బన్ సి.ఐ చంద్రశేఖర్, ఎస్.ఐ నరసింహారెడ్డి తన సిబ్బందితో సోమవారం మంగళకాలనీ లోని సత్యనారాయణ గుడి వద్ద రాచవీటి రవి కిషోర్, రెడ్డిప్రసాద్, తులసి ప్రసన్న కుమార్ను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. వారి వద్ద నుంచి ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు ఆయ న తెలిపారు. ఈ ముగ్గురు ముద్దాయిలు మదనపల్లె మార్గంలోని టోని అండ్ గై సెలూను, ఛీప్ అండ్ బెస్ట్ సెలూన్లు ఇతర ప్రాంతాలకు, ఇతర కులస్థులు పెట్టడంతో ఈ ముగ్గరి వ్యాపారాలు దెబ్బతినడంతో ఆ షాపులపై దాడులు చేశా రని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో రెండు షాపుల్లో సుమారు రూ. 7 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవ్వరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్కు హాజరైన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్): రైల్వేకోడూరు మండలంలోని మంగళవారం రాఘవరాజుపురంనందు సింగం ఫ్యాషన్స్ అధినేతలు, అన్నదమ్ములు, అయినా లక్ష్మీ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి వారి ఇరువురి వివాహ రిసెప్షన్కు విచ్చేసి నూతన వధూవరులను మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, వైసీపీ నాయకులు, బందువులు అందరూ కూడా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, దొంతి రెడ్డి రాజారెడ్డి, కె రమణారెడ్డి, సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## వైకాపా సర్పంచ్ టిడిపిలో చేరిక



మదనపల్లె,మేజర్ న్యూస్ : నిమ్మనపల్లి మండలం,రాచవేటివారి పల్లి గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసమే వైకాపా సర్పంచ్ సుబ్రహ్మణ్యం (మధు)కు తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆహ్వానించడం జరిగిందని గ్రామ కమిటీ అధ్యక్షులు బొంత మల్లికార్జున, మాజీ అధ్యక్షులు నరసింహ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సర్పంచ్ సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీలో చేరడంపై ప్రతిపక్ష వైకాపా చేస్తున్న ఆరోపణలను ఖండించారు. తమ గ్రామ పంచాయతీలో సమగ్రంగా మౌలిక సదుపాయాలు,అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం కోసమే ఈ నిర్ణయం ఏకాభిప్రాయం మేరకు తీసుకున్నామన్నారు. ఈ విషయంపైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్,స్థానిక మండల పార్టీ నాయ కులు, గ్రామ కమిటీని సంప్రదించి వారి అబీష్టం మేరకు సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు చంద్రా రెడ్డి,చక్రపాణి రెడ్డి,షమీలా అస్లాంలను కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆహ్వానించారని తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్ కుమార్, శివకృష్ణ, కిల్లా రవి, మనోహర్ రెడ్డి, రవి, భార్గవ్, గంగులప్ప, వెంకటరమణ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆలోచనలను వాస్తవికత వైపు తీసుకెళ్లాలి

### - మిట్స్ కళాశాలలో అవగాహన సదస్సు




మదనపల్లె : మదన పల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) వారు (ఐడియాటూ ఎగ్జిక్యూషన్) అమలు చేయడానికి ఆలోచన అను అంశంపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యకమానికి ముఖ్యఅతిథిగా ఉత్తమ్ చౌదరి వల్లేరు,డైరెక్టర్-మాస్టర్ మైండ్స్ స్కూల్ సహ వ్యవస్థాపకుడు-ఫార్చ్యూన్ కిడ్స్ ప్లే స్కూల్, మదనపల్లె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో ఆలోచనలు ఉంటాయని, ఆ ఆలోచనల నుండి వాస్తవికతకి ఎలా తీసుకెళ్లాలో ముందుగా తెలుసుకోవాలన్నారు. ప్రతి ఆలోచన నుండి అమలు వరకు ప్రయాణం ఆవిష్కరణ గుండె అని, ఒక భావనను వాస్తవికతగా మార్చడానికి సృజనాత్మకత, సంకల్పం నిర్మాణాత్మక విధానం అవసరమన్నారు. అమలు చేసే కళలో ప్రావీణ్యం ఉన్నవారు తమ ఆలోచన లను పరిశ్రమలను మార్చడమే కాకుండా సమాజంపై శాశ్వత ప్రభావాన్ని చూపే విజయవంతమైన వెంచర్‌లుగా కూడా మార్చగలరని మరిన్ని వ్యాపారాలు, వ్యవస్థాపకులు ఆవి ష్కర్తలు ఆలోచనలను వాస్తవికతగా మార్చడంలో సాహసోపేతమైన అడుగులు వేస్తున్నందున, ప్రపంచం సాంకేతికత,ఆరోగ్య సంరక్షణ, సుస్థిరత అంతకు మించి, పురోగతిని నడిపించడం అందరికీ జీవన నాణ్యతను మెరుగుపరుస్తుం దన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.రామనాథన్, ఈడి సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుమన్ యాదవ్, డాక్టర్ కె.లోకేశ్వరన్, కె.దుర్గా చరణ్ పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఇంటర్ చదువుతున్న విద్యార్థిని హాస్టల్ నందు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం రాత్రి రామసముద్రం మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు రామసముద్రం కస్తూరిబా గురుకుల విద్యాలయంలో ఇంటర్ (సీఈసీ) చదువు చున్న విద్యార్థిని రాత్రి హాస్టల్‌లోనే విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డింది. గమనించిన తోటి విద్యార్థులు వార్డెనుకు సమాచారమివ్వడంతో వెంటనే 108 ద్వారా మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ పరిస్థితిని సమీక్షించి విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆస్పత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

## కంపు కొడుతున్న రాజంపేట పట్టణం



రాజంపేట, మేజర్ న్యూస్ : రాజంపేటలో సేకరించిన చెత్తను నూనె వారి పల్లి రోడ్డు లోని మున్సిపల్ పార్కు ఎదురుగా వేసి, డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు. అక్కడ చెత్త ఎక్కువగా పేరుకు పోవడంతో ఆ ప్రాంతమంతా కంపు కొడుతుంది. దాన్ని అనుకునే ఒక ప్రైవేట్ స్కూలు ఉంది. అదే రోడ్డులో చాలా ప్రైవేటు పాఠశాలలు ఉండడం వల్ల నిత్యం వేలాదిమంది విద్యార్థులు ఆ కంపును భరిస్తూనే స్కూల్ కు వెళ్తున్నారు. సబ్ రిజిస్టర్ కార్యా లయం ఎదురుగా ఉన్న చెత్త కూడా అదేవిధంగా ఉంటుంది అదే కాగా పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో ఉందని పట్టణవాసులు ఆవేద వ్యక్తం చేశారు ఆ ప్రాంతాలను ఎప్పటికీ అప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వారు కోరుతున్నారు.

# రెవెన్యూ శాఖ ప్రతిష్ఠ పెంచాలి

## సమీక్ష సమావేశంలో కలెక్టర్ శ్రీధర్ చామకూరి




రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రభుత్వ యంత్రాంగంలో అత్యంత కీలకమైనది రెవెన్యూ శాఖ. పౌరులకు వేగవంతంగా సేవలు అందించి శాఖ యొక్క ప్రతిష్టను పెంచేందుకు ప్రతి అధికారి, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళ వారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాయ చోటి డివిజన్ రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ చట్టాలు విధులను బాధ్యత గా అమలు చేయాలని, విధుల అమలులో చిత్తశుద్ధి, అంకిత భావం ఉండాలన్నారు. పిజిఆర్ఎస్ దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్క రించాలన్నారు. వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఉద్యోగి పనితీరు మెరుగు పరుచు కోవాలని కలెక్టర్ సూచించారు. అంశాల వారీగా సమీక్షలో భాగంగా సీఎమ్ఓ కార్యాలయం నుంచి ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, పరిష్కరించినవి, ప్రగతిలో ఉన్నవి ఎన్ని, పెండింగ్‌కు గల కారణాలపై మండలాల వారీగా తాసిల్దార్లతో సమీక్షించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులలో మొత్తం దరఖాస్తులు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, ప్రగతిలో ఉన్నవి ఎన్ని, ఎస్ఎల్ఏ పరిధిలో ఉన్న దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ దర ఖాస్తులపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. భూ సమస్య లపై అధికం గా వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, మార్గదర్శకాలను తప్పని సరిగా పాటిస్తూ ఎస్ఎల్ఏ పరిధి దాటకుండా వాటిని పరిష్కరించాలని సూచిం చారు. ఆయా మండలాలలో జరుగుతున్న ఫ్రీ హెూల్డ్ భూముల రిజిస్ట్రేషన్ పరిశీలన ప్రగతిపై కూడా సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ భూములకు తగు రక్షణ కల్పించాలన్నారు. నీటి పన్ను వసూళ్లను, నీటి విని యోగదారుల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పౌర సేవలకు సంబంధించి సిటిజన్ చార్టర్ ప్రకారం కులం, ఆదాయం, నివాస, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు మొదలైన ధృవపత్రాల జారీ ద్వారా నిర్ణీత కాలంలోపు జారీ చేయా లని పౌరులను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుకోరాదని సూచిం చారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారా యణరావు, ఆర్డీఓ రంగస్వామి, ఎస్ డి సి రామసుబ్బయ్య, జిల్లా సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, రాయచోటి డివిజన్ తాసిల్దార్లు, డిటీలు, కలెక్టరేట్ ఏఓ నాగభూషణం, సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం



రాయచోటి ప్రతి నిధి, మేజర్ న్యూస్: ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వన్‌స్టాప్ సెంటర్ నిర్వాహకురాలు ప్రభా వతి అన్నారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణ పరిధి లోని మాధవరం, గొర్ల ముదివేడు గ్రామాలలో ఉన్న మహిళలకు మహి ళా చట్టాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం శిశు సంక్షేమ శాఖ అనుబంధంగా పనిచేస్తున్న వన్ స్టాప్ సెంటర్‌ను జిల్లా కేంద్ర మైన రాయ చోటిలో ఏర్పాటు చేయడం జరిగిందని హింసకు గురైన మహిళలు, లైంగిక వేధింపులు, గృహహింస, బాల్యవివాహాలు, వివాహేతర సంబంధాలు, బెదిరిం పులు వంటి సమస్యలతో బాధపడుతూ ఉంటే వన్‌స్టాప్ సెంటర్‌లో తక్షణ సహాయ సహకారం అందిస్తుందని అన్నారు. సమస్యతో వచ్చిన మహిళలకు తాత్కాలిక వసతి అందించడంతోపాటు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి న్యాయ, వైద్య, పోలీస్ సహకారాలు ఉచితంగా అందిస్తామని అన్నారు. మహిళల కోసం వారం లో 24 గంటలు పనిచేసే హెల్ప్ లైన్ నెంబర్ 181 ఏర్పాటు చేయడం జరిగిం దని తెలిపారు. ప్రస్తుతం బాలికలు మహిళల మీద జరుగు తున్న అన్యాయాలు అక్రమ వేధింపులు హత్యలు మానభంగాలు అరి కట్టడానికి ఇలాంటి అవగా హన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది రెడ్డి ప్రసన్న, మహిళలు పాల్గొన్నారు.

# మెనూ నాణ్యత లోపంగా ఉంటే చర్యలు



సిద్ధవటం మేజర్ న్యూస్ మండల పరిధి లోని, ప్రభుత్వ, ఎడిటెడ్, పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మంగా విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ, మధ్యాహ్నం భోజనం పథకంలో నాణ్యత లోపం లేకుండా చూడాలని వంట ఏజెన్సీలకు తెలియ జేశారు స్కూల్ అధ్యా పకులు రోజు మెనూ తప్పకుండా తనిఖీ చేసి నాణ్యతను చూడాలని విద్యార్థుల పర్య వేక్షణలో భాగంగా రోజు స్కూల్‌కు వచ్చే విధంగా టీచర్లు కృషి చేయాలని విద్యా ర్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశాల్లో వారి పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టు చూపించాలని సమయపాలన దిశగా ఉపాధ్యా యులు విధులకు హాజరు కావాలని తెలియజేశారు

# రాష్ట్రస్థాయి కోకో పోటీలలో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలం బయన పల్లి పాఠశాల నందు నిర్వహించిన ఎస్‌టిఎఫ్ కోకో ఆటల పోటీల్లో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎస్ ప్రేమ్చంద్ అనే విద్యార్థి విజయ్తుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థి ప్రేమ చందన్ను పాఠశాల చైర్మన్ కొండూరు శరత్‌కుమార్ రాజు, మేనేజింగ్ డైరెక్టర్ భరత్‌కుమార్‌రాజు, ప్రిన్సిపాల్ విజయనిర్మల, సీఈవో శం కర్ రాజు, పిఈటి సురేష్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు.

# కళాశాలల నుంచి కలల సౌధం దాకా...

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు ఆయనకు లెక్కే లేదని తన పరివారంతో ప్రచారం చేయించుకునేవాడు. మీడియాలోనూ ఓ రేంజి ఉన్న వాళ్లకే విలువ ఇచ్చేవాడు. చిన్నాచితకా జర్నలిస్టులను కూడా లెక్కలో వేసుకునేవాడు కాదు. ఈ పరిస్థితిని జీర్ణించుకోలేని కొందరు అధికారులు ఆయనకు సహకరించడం ఆపేశారు. కొం దరు నాయకులు పొగ పెట్టడం ప్రారంభించారు. కడుపు మండిన జర్న లిస్టులు కథనాలు రాయడం మొదలుపెట్టారు. ఈ పరిస్థితుల్లో ఆయన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. పరిస్థితి చిలికిచిలికి గాలివానలా తయా రైంది. దీనిపై స్థానికులు, కబ్జాదారుల బాధితులు రకరకాలుగా స్పంది స్తు న్నారు. పాపం పండిందని, దేవుడనేవాడు ఒకడుంటాని, వంద ఏనుగు లను తిన్న రాబందు ఒక్క గాలీవానకు పడిపోయిందని, తాడి తన్నే వాడుంటే వాడి తలదన్నేవాడు ఒకడు ఉండనే ఉంటాడని అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు.

**స్థానికుల్లో చలనం రావాలి**

పక్కనే చెరువు, పోరంబోకు స్థలాలు, స్మశానాలు ఇలా అనువైన స్థలం అవసరానికి మించి ఉన్నా చస్తే ఏసుకోడానికి తావు లేకుండా చేసిన కబ్జాదారుల ఆగడాలపై తమ ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని టీడీపీ, జనసేన, బీజేపీ రాజంపేట మండల నాయకులు చెబుతున్నారు. స్థానికు ల్లో చలనం వస్తే పని మరింత సులువుగా, వేగంగా జరిగిపోతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. కొందరు వైఎస్సార్సీపీ నాయకులు సైతం ఇవన్నీ తమక్కూడా తెలుసని, కానీ వాళ్లకు తమ పార్టీ పెద్దల సపోర్టు ఉండటంతో తాము కూడా ఏమీ చేయలేక పోయామని చెబుతుండటం విశేషం.

# అందుబాటులోకి రానున్న రైతుబజార్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం సంతబజార్ దగ్గర ఏర్పాటు చేసిన రైతు బజారు త్వరలోనే పురప్రజలకు అందుబాటులోకి రానుంది.ఇందు కోసం ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా మార్కె టింగ్ ఎ.డి.త్యాగరాజు, టమోటో మార్కెట్‌యార్డ్ కార్యదర్శి అభిలాష్, మునిసి పల్ కమీషనర్ కే.ప్రమీల పార్టీ నాయకులతో కలసి సందర్శించారు. త్వరలో ప్రారంబించడానికి ముస్తాబవుతున్న పరిస్థితుల దృష్ట్యా క్షేత్రస్థాయిలో స్టాల్స్ ను పరిశీలించి సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సలహాలు సూచనలు అందిం చారు. స్థానికంగా ఎవరెవరికి స్టాల్స్ కేటాయించాలో వివరాలు తెలిపారు. రైతు బజారులో కూరగాయలు, పండ్లు, పూలు మాంసం విక్రయించే వ్యాపారస్తులకు స్టాల్స్ కేటాయించాలన్నారు. ఇందుకుగాను మున్సిపల్ శాఖకు 50 వేల రూపాయలు డిపాజిట్ నెలకు రూ.4 వేలు అద్దె చెల్లించి షాప్‌రూమ్ తీసుకోవా ల్సిందిగా ప్రజలు, రైతులు, చిరువ్యాపారులకు ఎమ్మెల్యే తెలియజేశారు. మార్కె టింగ్ ఎడి త్యాగరాజు మాట్లాడుతూ కూగాయలు పండించే రైతులను నేరుగా కలసి నేరుగా రైతు బజారులో వారు పండించిన వాటిని అమ్ముకొనే విధంగా ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగానే పోతపోలు గ్రామ పంచాయతీలో పలుపల్లెల్లో రైతులను కలుసుకున్నామని గుర్తు చేశారు. ప్రభు త్వ నిబంధనల మేరకు రైతుబజారులో షాప్‌లు కేటాయించడం జరుగుతుం దన్నారు. రైతులు తాము పండించిన పంటలు రైతు బజార్‌కు తెచ్చుకోవడానికి రవాణా సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు టిడిపి నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, ఎస్.ఏ.మస్తాన్, జి.వి. నాయుడు, గురునాథ్‌యాదవ్, జేసిబి వేణు, పసుపులేటి మెహన్, పసుపులేటి వినోద్ కుమార్, నాగార్జున బాబు, విద్యాసాగర్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

# బయనపల్లెలో పొలం పిలుస్తోంది



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు మండలంలోని బైనపల్లి, కెసి అగ్రహారం గ్రామాలలో వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక రైతు భూసార పరీక్షలను చేసుకోవాలని రైతులు ఎరువుల వాడకం చేస్తే రసాయనికి ఎరువుల వల్ల ఖర్చు తగ్గి రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. ప్రతి పంటకు తప్పనిసరిగా సూక్ష్మ పోషకాలను అందిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఉద్యానశాఖ అధికారి శ్రీధర్ మాట్లా డుతూ అరటి బొప్పాయి మామిడిలో అధిక దిగుబడులకు రైతులు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. కూరగాయలు వరినారు పూల పంటలకు ఉద్యానశాఖ ద్వారా రాయితీ అందించడం జరుగుతుందని అన్నారు. కొండారెడ్డి మాట్లాడుతూ తమ కంపెనీ ఆయిల్ ఫామ్‌ను కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉందని ఆయిల్ ఫామ్ స్పందించటలో మెలకువలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో విహెచ్ మార్కెటింగ్ సిబ్బంది, ఏపీ సిఎన్ఎఫ్, ఏహెచ్ఏ లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనసేనలోకి 50 కుటుంబాలు చేరిక



రాజంపేటరూరల్, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ఊటుకూరు పంచాయతీ పరిధి లో ఊటుకూరు సర్పంచ్ పల్లె పాగు ఈశ్వరయ్య, కొమ్మి నేని సుబ్బరాయుడు, పెడ కాల సుధాకర్ ఆధ్వర్యంలో జన సేన పార్టీలో చేరారు. రాజం పేట జనసేన పార్ల మెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు జనసేన పార్టీలో చేరిన వీరందరినీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్సార్ శంకరన్

## బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్..



బద్వేలు, మేజర్‌న్యూస్ : బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి కలెక్టర్ ఎస్సార్ శంకరన్‌అని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ తెలిపారుస్థానిక బద్వేల్ ఆర్డీవో కార్యాలయం నందు మంగళ వారం శంకరన్ 90వ జయంతిని పురస్కరించుకొనిదళిత సంఘాల ఆధ్వర్యంలోఆయనచిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పిచారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ . కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నప్పటి నుంచి అంబేద్కర్ ఆశయ సాధనాల కోసం ఆయనఅడుగు జాడల్లో అనుసరించేవాడని కొని యాడారు, ఎస్సార్ శంకరన్ ఆదర్శ సివిల్ సర్వీవెంట్ గా సంఘ సంస్కర్తగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన ఆదర్శవాది ఎస్సార్ శంకరం అని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ కొనియాడారు. ఎస్సీ ఎస్టీల చట్టా లు సంక్షేమ పథకాలు ఎస్సార్ శంకరన్ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నప్పుడు ఆయననిరంతరము బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుబడిన వ్యక్తి ఎస్సార్ శంకరం అని ఆయన కొనియాడారు. అగ్రవర్ణ పెత్తందారి కుటుంబంలో పుట్టిన వ్యక్తి అయినప్పటికీ బలహీన వర్గాలకు అభ్యున్నతి చెందేందుకు ఆయన వివాహం చేసుకోకుండా బడుగు బలహీన వర్గాల కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన మహెూన్నతుడని ఆయన అన్నాడు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఆయన ఆశయ సాధన నిబద్ధతను అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చాడు. కార్యక్రమంలో అధికారులు కార్యాలయ సిబ్బంది పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ముండ్లపాటి అకా చంద్రశేఖర్ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

## ప్రధానోపాధ్యాయుడు ఓబుల్ రెడ్డి, పిఈటి ఉపాధ్యాయుడు సునీల్,



కమలాపురం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పెద్ద చెప్పలి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన పిఈటి సునీల్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కడప ఇండోర్ స్టేడియంలో సోమ వారం జరిగిన జిల్లా స్థాయి పోటీలలో విద్యార్థులు మంచి ప్రతిభ చూపి ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఇందులో ఇమ్రాన్ , జాహ్నవి 9వ తరగతి మరియు, మొదటి స్టాండ్ బాయ్‌గా ఎనిమిదో తరగతికి చెందిన ఆరిఫ్ ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. వీరు జిల్లా స్థాయిలో ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓబుల్ రెడ్డి వీరిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# హత్యకు గురైన దస్తగిరమ్మ కుటుంబానికి న్యాయం జరగాలి

## ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక ప్రతినిధులు



కలసపాడు, మేజర్‌న్యూస్ : బద్వేలు నియోజక వర్గం గోపవరం మండలంలో దస్తగిరమ్మపై అతి కిరాతకంగా హత్యకు పాల్పడిన ప్రేమోన్మాది విఘ్నేష్‌పై కఠిన చర్యలు తీసుకొని వెంటనే శిక్ష విధించాలని ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక జిల్లాఅధ్యక్షుడు సి.ఓబయ్య ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రటరీ యోహాను,కడప జిల్లా దళిత వేదిక కన్వీనర్ ఓబులేసు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి , దళిత వేదిక ఎస్టీ విభాగం బద్వేలు అసెంబ్లీ అధ్యక్షుడు కావడి కొండయ్య ప్రతినిధులు లక్కినేని ఆనంద్, మద్దూరి యేసయ్య, తదితరులు పాల్గొన్నారు మంగళ వారం కలసపాడు లో సూర్య ప్రతినిది తో మాట్లాడుతూ మృతురాలు దస్తగిరమ్మపై కిరాతకంగా దాడికి పాల్పడి యువతి ప్రాణం తీసిన నిందితుడు విగ్నేష్‌కి, కఠిన శిక్ష అమలు పరిచేలా రాష్ట్రప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు..దస్తగిరమ్మ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని, వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పొలం పిలుస్తోందిలో రైతులకు పలు జాగ్రత్తలు

## యామవరంలో పొలం పిలుస్తోంది




ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముదనూరు మండలంలోని యామవరం గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో, ముద్దనూరు వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి రైతులకు పలు సూచనలు, జాగ్రత్తలను అందించడం జరిగింది. పంట తెగుళ్ల నివారణ, పురుగు మందులను వాడే విధానం, తదితర వాటిపైన రైతులకు పలు జాగ్రత్తలు, సూచనలను అందించారు. ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ రైత రైతు సాగు చేసిన వరి పంటను పరిశీలించి, తగు సూచనలు, సలహాలు అందించనట్లు తెలిపారు.కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు గురించి రైతుకు వివరించారు.అలాగే రైతు క్రిమి సంహారక మందులు పిచికారి చేసే విధానాన్ని పరిశీలించి తగు జాగ్రత్తలు తెలిపారు. ఉదయం పూట గాని సాయంత్రం వేళల్లో మాత్రమే మందులు పిచికారి చేయాలని సూచించారు. అలాగే పొలములో గట్ల వెంబడి కలుపు మొక్కలు లేకుండా చూడాలని సూచించారు. ప్రతి రైతు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు పొంది మరింత అవగాహన పొందాలని తెలిపారు. తదుపరి ఆముదం పంట ను పరిశీలించినట్లు తెలిపారు. ఆముదం పంటలో పచ్చ పురుగు ఉధృతి కనిపిస్తుంది అని తగు నివారణ చర్యలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# నరసింగ రావు పల్లిలో రెవిన్యూ సమస్యలపై గ్రామ సభలు

లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలో రిసర్వేలు పూర్తయిన గ్రామాలలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించేలా ఆ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతులకు మేలుకు చేకూర్చేలా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లింగాల మండలం తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ మంగళవారం నరసింగ రావు పల్లి గ్రామంలో రెవిన్యూ సమస్యలు పరిష్కరించేలా గ్రామసభ నిర్వహించామన్నారు. ఈ గ్రామ సభలో రెండు అర్జీలు వచ్చినట్టు ఆయన తెలిపారు. ఆ అర్జీలలో విస్తీర్ణాలు తేడా వచ్చినట్టు తెలిపారు. ఆర్జీలను పరిష్కరించడంతో ఆ అర్జీదారుడు రెవిన్యూ డిపార్ట్మెంట్ పైన ఆ రైతు ఎంతో విశ్వాసం వెళ్ళబుచ్చాడు. అని అన్నారు. రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉన్న మా దృష్టికి తెస్తే వాటిని మేము పరిష్కరించేలా చూస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ రమణారెడ్డి, మండల సర్వేర్ పార్వతి, వీఆర్వో, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఇద్దరు మట్కా బీటర్లు అరెస్ట్

ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణంలోని బాలికల హైస్కూల్ వద్ద, మట్కా రాస్తున్న ఇరువురి వ్యక్తులను అరెస్టు చేసి నట్లు ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ. 4530 రూపాయలు డబ్బులు స్వాధీనం చేసుకొని, అలాగే రెండు మట్క స్లిప్పులు, రెండు పెన్నులు స్వాధీనం చేసుకొని,కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మైనుద్దీన్ వివరించారు.

# ఆధార్ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మండల అభివృద్ధి అధికారి దివిజ సంపతి



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖాజీపేట మండల పరిధిలోని ఖాజీపేట సచివాలయం-2లో నిర్వహించిన ఆధార్ సెంటర్‌ను మంగళవారం మండల అభివృద్ధి అధికారి దివిజ సంపతి పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ ఖాజీపేట మండలంలో 22వ తారీకు నుండి 25 వ తారీకు వరకు నాలుగు రోజుల పాటు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఖాజీపేట 2 సచివాలయంలో 22వ తారీఖున అప్పనపల్లి గ్రామ సచివాలయంలో 23 తారీకున. పత్తూరు గ్రామ సచివాలయంలో 24వ తారీఖున తవారిపల్లె గ్రామ సచివాలయంలో 25వ తారీఖున ఆధార్ క్యాంపులు నిర్వహించబడతాయన్నారు ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు ఆధార్ కు ఫోన్ నెంబర్ లింక్ చేయడం మరియు ఫోటో మార్పు సవరణ చేయడం తదితర అంశాలను సవరించుకోవచ్చని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖాజీపేట సచివాలయం1 డిజిటల్ అసిస్టెంట్ నరసింహులు సచివాలయం 2 డిజిటల్ అసిస్టెంట్ ముల్లపాక.కిరణ్ కుమార్ తవారిపల్లె డిజిటల్ అసిస్టెంట్ మహమ్మద్ రఫీ టి.డి.పి నాయకులు దాసరి శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన కొమ్మలపాటి బెన్ను



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా పోరుమామిళ్ల మండలం మార్కాపురం గ్రామానికి చెందిన కొమ్మలపాటి సత్య ప్రకాష్, జాస్లీన్ విజయల కుమారుడు కొమ్మలపాటి బెన్ను డాక్టర్ కావాలనే లక్ష్యంతో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించి శభాస్ అనిపించుకున్నారు.తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల తిరుపతి నందు ఎంబీబీఎస్ సీటు సాధించడం జరిగింది. బెన్ను కలికిరి లోని సైనిక్ పాఠశాల నందు ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. సైనిక్ పాఠశాలలో పదవ తరగతి సీబీఎస్ఈ ఫలితాలలో పాఠశాలలో ద్వితీయ స్థానము, ఇంటర్మీడియట్ లో ద్వితీయ స్థానం పొందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థికి ఎంబీబీఎస్ సీటు రావడం పట్ల తల్లిదండ్రులు, బంధుమిత్రులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# వీరమరణం పొందిన జవాన్‌కు విద్యార్థినులచే నివాళులు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని గోవిందమాంబ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బాలికలచే దేశం కోసం ప్రాణాలు అర్పించిన కొడవటి కంటి రాజేష్ నకు నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశం కోసం మరణించిన రాజేష్ ప్రతి ఒక్క విద్యార్థిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు లెక్కల కొండారెడ్డి, ప్రభాకర్ రావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు

# విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ -ఎథికల్ హ్యాకింగ్ ఫోకస్ మీద అవగాహన కార్యక్రమం



పులివెందుల, మేజర్‌న్యూస్ : జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్ ఫోకస్ మీద అవగాహన కార్యక్రమం. వాటిలో భాగంగా 21-10-2024 - 22-10-2024వ తేదీన సవారీ మైండ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ మరియు ఎథికల్ హ్యాకింగ్ ఫోకస్ మీద ఫస్ట్ బీటెక్, సెకండ్ బిటెక్, థర్డ్ బీటెక్ స్టూడెంట్స్ కి జెఎన్టియు పులివెందుల ఇంజనీరింగ్ కాలేజీ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో 540 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరందరికీ కళాశాల యందు మూడు రోజులపాటు ప్రాక్టికల్ సెషన్స్ కూడా నిర్వహించడం జరుగుతుందని కంపెనీ ప్రతినిధి అమిత్ కుమార్ తెలియజేశారు. కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ రాధాకృష్ణ , కళాశాల ప్రిన్సిపాల్ అరుణ కాంతి, వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ రాధాకృష్ణ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న ఆర్‌టిపిపి భూ నిర్వాసితుల సమావేశం

## భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలి



యర్రగుంట్ల, మేజర్ న్యూస్ : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం వివిధ దశలలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పించాలని ఈనెల 24వ తేదీన ఆర్‌టిపిపిలో సమావేశం నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్న శివయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి గంగా సురేష్ తెలిపారు. మంగళవారం ఆర్‌టిపిపిలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్టిపిపి నిర్మాణం కోసం రైతులు కన్నతల్లిలా చూసుకునే భూములను వదులుకున్నారన్నారు భూమి కోల్పోయిన వారికి 50 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని జీవో98లో స్పష్టంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉత్తర్వులను జెన్ కో యాజమాన్యం, ప్రభుత్వాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా కాల యాపన చేస్తున్నాయన్నారు. ఆర్‌టిపి పి లో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ (జె పి ఎ) ఉద్యోగాలు వందలాది ఖాళీగా ఉన్న నోటిఫికేషన్ విడుదల చేయ లేదన్నారు 2011లో నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూ డా ఇచ్చి ఉద్యోగాలు భర్త చేయలేదన్నారు. మరోవైపు దొడ్డి దారిన నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ భూ నిర్వాసితుల పుట్ట కొడుతు న్నారన్నారు. కొంతమంది కాంట్రాక్టు ఉద్యోగులు చాలి చాలని జీతాలతో కొంతమంది ఎటువంటి ఉపాధి లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు. భూ నిర్వాసితులు అందరూ అక్టోబర్ 24న ఆర్టిపిపి లో జరిగే భూనిర్వాసితుల సమావేశంలో పాల్గొనాలని కోరారు.

# జిల్లా యూటీఎఫ్ కమిటీకి ఎంపిక కావడం పట్ల హర్షం

జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: వైయస్సార్ కడప జిల్లా యుటిఎఫ్ నూతన కమిటీని ఆదివారం కడప యుటిఎఫ్ భవనంలో నిర్వహించిన జిల్లా స్వర్ణోత్సవ మహాసభ యందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ కమిటీలో జమ్మలమడుగు డివిజన్ నుండి యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా నల్లగట్ల నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శిగా వీరబోయిన మురళీకృష్ణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడిగా గొల్లమందల రవిశంకర్, జిల్లా సిపిఎస్ కమిటీ సభ్యుడిగా పి.మునిశేఖర్ ఎన్నిక కావడం జరిగింది. వీరందరూ జమ్మలమడుగు డివిజన్ నుండి యుటిఎఫ్ జిల్లా కమిటీకి ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జమ్మల డివిజన్ యుటిఎఫ్ నాయకులు ఆర్ లోకేశ్వర్ రెడ్డి,ఆర్ మల్లికార్జున,ఎం మురళీమోహన్ రెడ్డి, కేసి ఓబులేసు, యన్.కంబగిరిపి శివ శంకర్ రెడ్డి, ఏ ఎస్ మహమ్మద్ రఫీ తదితరులు వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది... ఈ ప్రాంతంలో యుటిఎఫ్ సంఘ బలోపేతం తో పాటు సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థి మహాలక్ష్మి ప్రతిభకు బహుమతి



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని విద్యామందిర్ హైస్కూలుకు చెందిన విద్యార్థిని ఆర్.మహాలక్ష్మికి ఇంటాక్ పోటీల్లో ప్రాంతీయ స్థాయి విజేతగా బహుమతి లభించింది. భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ ఇటీవల కేంద్ర కార్యాల యంతో కలిసి కడప నగరంలో హైస్కూలు స్థాయి విద్యార్థులకు నిర్వహించిన మై మాన్యుమెంట్ సెర్చ్ పోటీలలో ఆమె ఈ బహుమతిని సాధించారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ప్రధానోపాధ్యాయుని ఆర్ శ్రీవాణి, ఇంటాక్ సభ్యులు, రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్ కొండారెడ్డి మహాలక్ష్మికి కేంద్ర కార్యాలయం పంపిన జ్ఞాపిక, సర్టిఫికెట్‌లను అందజేశారు. మిస్టర్ వి సంస్థ నిర్వాహకులు వర్మ, గొబ్బూరి కోటేశ్వరరావు, రాఘవేంద్ర వర్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది విజేత మహాలక్ష్మిని అభినందించారు.

# విద్యార్థుల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రాజెక్టులు



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: విద్యార్థుల భవిష్యత్ ప్రయోజనాలే లక్ష్యంగా ప్రాజెక్టుల రూపకల్పన చేయడం జరిగిందని యోగి వేమన విశ్వవిద్యాలయం బాధ్య ఉపకుల పతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మేరకు " సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ" కార్యక్రమంలో భాగంగా పలు ప్రాజెక్టుల ప్రతిపాద నల తయారు పై వీసీ ఆచార్య కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ ఉపకులపతి చాంబర్లో ఆచార్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సుస్థిర వ్యవసా యం, పునరుత్పాదక శక్తి వనరులు, సుపరిపాలన రాజకీయ నాయకత్వం, సహజ విపత్తులు, ఋతుపవనాలు అనే అంశాల పై ప్రాజెక్టులను ఆచార్యులు చంద్ర ఓబుల రెడ్డి, డాక్టర్ టి.చంద్రశేఖర్, డాక్టర్ డి.ఆర్ సతీష్ బాబు తయారు చేశారు. ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనల ఉన్నత విద్యా మండలికి పంపించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఏజీ దాము, ఐటీ సెల్ డైరెక్టర్ శివ ప్రతాప్, డి ఓ ఏ డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, సి డి సి డిన్ ఆచార్య రఘుబాబు, ఆచార్య జయరాజు, ఆచార్య సునీత, డాక్టర్ శ్రీనివాస రావు, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస గౌడ్, డాక్టర్ సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్లు లేని 104 వాహనం పట్టించుకోని అధికారులు

లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని లింగాల మండలంలో ఇది ఒక పెద్ద మండలం కానీ లేడీ డాక్టర్ మెడికల్‌లో పెట్టి ఆరు నెలలు అవుతున్న ఇన్చార్జిగా ఏ డాక్టర్లు లేరు. ఒక డాక్టర్ హాస్పిటల్‌లో ఉంటే 104 వాహనం వద్ద ఏఎన్‌ఎంలే డాక్టర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ 104 వాహనాల ద్వారా వైద్యం అందించే కార్యక్రమం శ్రీకారం చుట్టారు. ఈ 104 వాహనం ద్వారా డాక్టర్, ఎం ల్ హె పి, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు పాల్గొంటారు. ఈ 104 వాహనం ద్వారా డాక్టర్లు ఉండరు ఏఎన్‌ఎంలే డాక్టర్లు ఎవరైనా పేషెంట్లు వస్తే డాక్టర్ లేరు అని చెప్తారు. బీపీ మిషన్లు గాని,షుగర్ టెస్టింగ్ మిషన్లు గాని పని చేసి చేయనట్టుగా ఉంటాయని గ్రామస్తులు ఆపోతున్నారు. లింగాల హాస్పిటల్ లో గాని, ఆశ వర్కర్ల వద్ద గాని మెడిసిన్ కూడా సక్రమంగా రాలేదని 104 వాహనదారులే అన్నారు.ఇది అధికారుల నిర్లక్ష్యమే ఎవరు చూసిచున్నట్లు పోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే లింగాల మండలానికి ఇన్చార్జిగా డాక్టరును వేయాలని లింగాల మండల ప్రజలు కోరుతున్నారు.

# పాలనలో కూటమి ప్రభుత్వం విఫలమైంది

## వైసిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి




కమలాపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా.. లేదా. అనే విధంగా తయారయిందని ఈ. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని వైసిపి జిల్లా అధ్యక్షుడు కమలాపురం మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు . మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా.. లేదా. అన్నట్లుగా ఉందని అని నిత్యము మహిళలపై దాడులు జరుగు తున్నాయని మహిళలకు రక్షణ కరువైందని ఆయన తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో దౌర్జన్యాలు, హత్యలు, అరాచకాలు తప్ప రాష్ట్ర అభివృద్ధికి ప్రజల ప్రయోజనాల కోసం చేసిన అభివృద్ధి ఏమి లేదనారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కక్ష సాధింపు చర్యల్లో భాగంగా పాత కేసులు తిరగదోయడం సెక్షన్లు మార్చి వైసిపి నాయకులను మద్దతు దారులను వేధిస్తు న్నారని తెలిపారు. ప్రజా ప్రయోజనాలను పక్కనపెట్టి ఇసుక, పేకాట, మైనింగ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దోచుకోవడమనే పని. తప్ప మరే ధ్యాస లేదన్నారు బార్ల యజమానులను దౌర్జనంగా బయటకు గెంటి టిడిపి నాయకులు నడుపుకోవడం వింతల్లో కెల్లా వింత ఇక్కడ ఉందన్నారు గత ప్రభుత్వంలో దిశా చట్టం ఉండడం వల్ల ఆడపిల్లలను వేధించాలన్న తగలబెట్ట లన్నా భయపడేవారిని తెలిపారు. ఈ ప్రభుత్వంలో దిశా చట్టం లేదు దిశా పోలీస్ స్టేషన్‌లు ఎత్తేయడంతో ఆడపిల్లలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయి అని తెలిపారు. ఆడపిల్లల హత్యలు ఆత్మహత్యల మీద అరిచే పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ స్క్రిప్ట్ రానందువల్ల మాట్లాడడం లేదని ఆయన తెలిపారు. త్వరలో జమిలి ఎన్నికలు వస్తే ప్రజలు అందరూ మూకుమ్మడిగా టిడిపిని గం గలో కలిపేందుకు సిద్ధం ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సుబ్బారెడ్డి, చెన్నకేశవరెడ్డి కొండారెడ్డి. శరత్ బాబు, గంగాధర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మర్రి సుబ్బన్న, నాగేష్ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# శివశంకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు : ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోనీ భూమయ్యగారిపల్లి గ్రామం కి చెందిన వైస్సార్సీపీ నాయకులు,వేల్పుల సొసైటీ మాజీ అధ్యక్షులు శివశంకర్ రెడ్డి ఆకస్మిక మరణం చెందడం తో మంగళవారం సాయంత్రం కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి శివశంకర్ రెడ్డి భౌతికయానికి నివాళులు అర్పించారు.ముందుగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి భూమయ్య గారి పల్లికి చేరుకొని శివశంకర్ రెడ్డి భౌతికయానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శివశంకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని, ఆయన సేవలను పార్టీ కోల్పోయింది అని అన్నారు,ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటాం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు.ఆయన తో పాటు వేముల మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జడ్పిటిసి కోకటం వెంకట బయపు రెడ్డి,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ సొసైటీ అధ్యక్షులు పెరం గంగిరెడ్డి,మాజీ సర్పంచ్ రాఘవ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి సర్పంచ్‌లు నాయకులు కార్యకర్తలు అభిమానులు నివాళులు అర్పించారు.

# మాలేపాడు పంచాయతీని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తాం

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : మాలేపాడు పంచాయతీ రూపురేఖలు మారుస్తామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా తెలిపారు. సోమవారం సాయంత్రం మాలేపాడు పంచాయతీ దొనబైలు నందు నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ప్రజల అవసరార్థం నూతనంగా వేసిన బోరును ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి నియోజక వర్గం లోని అన్ని పంచాయతీలను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీలకు మహర్దశను తీసుకు రావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. అటు ఆర్థిక సంఘం నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు, పంచాయతీ నిధులతో మాలేపాడు పంచా యతీలో అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు,రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మాలేపాడు పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే జహా అధిక ప్రాధాన్యనిస్తున్నారని,తగినన్ని నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. మున్ముందు పంచాయతీని మరింత అభివృద్ధి చేయడానికి చొరవ చూపుతామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు విద్యాసాగర్, నాగార్జున బాబు, మహేష్ నాయుడు,శివప్ప నాయుడు, బాపి నాయుడు, చెన్నయ్య, రెడ్డెప్ప రెడ్డి, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాణసంచాలు ప్రభుత్వ నిబంధనల మేరకే విక్రయించాలి

## - సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఆదేశం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనల మేరకే బాణాసంచా వ్యాపారాలు నిర్వహించుకోవాలని మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ అదేశించారు. మంగళవారం మదనపల్లె పట్టణంలోని మిషన్ కాంపౌండ్, బిటి కాలేజ్ మైదానాలను అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ పరిశీలించారు. కదిరి రోడ్డులోని మసీదు కాంప్లెక్స్ మైదానం టపాసుల విక్రయాలకు అనుకూలంగా ఉందని వ్యాపారులు చెప్పడంతో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మైదానాలను పరిశీలించిన వారిలో అగ్నిమాపక అధికారి శివప్ప, సీఐలు రామచంద్ర, చాంద్ బాషా, కళా వెంకటరమణ ఉన్నారు.

## పిడిఎస్యు అర్ధ శతాబ్ద ఉత్సవ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ




రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 సంవత్సరాల అర్థ శతాబ్దోస్తవ సభలను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర మరియు కళాశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం ఉపాధ్యాయుల నాగేశ్వర బాబు, సుజాత ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. నాగేశ్వర మాట్లాడుతూ 1974 అక్టోబర్ 12 తేదీలో పిడిఎస్యు మొదటి మహాసభ హైదరాబాద్ నగరంలో నిర్వహించుకొని సరిగ్గా నేటికీ 50 సంవత్సరాలు అయిన సందర్భంగా సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారని ఈ క్రమంలోనే అక్టోబర్ 24తేదీన హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరి యంలో దాదాపు 11 రాష్ట్రాలతో కలిసి సభలు నిర్వహించుకుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ హేమంత్ శ్రావణి వైష్ణవి సుహానా గంగాద్రి భార్గవ్ చందనాని నరసింహారెడ్డి పాల్గొ న్నారు.

# సీనియర్ కస్టమర్లకు సత్కారం



రాజంపేట, మేజర్ న్యూస్ ఇన్ డేన్ సంస్థ గ్యాస్ రంగంలో 60 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా సీనియర్ కస్టమర్లకు సత్కారం ఇన్ డేన్ సంస్థ గ్యాస్ రంగంలో 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ఏజెన్సీలో ఒక్కొక్క ఏజెన్సీ నుండి పదిమంది కస్టమర్లను కేంద్ర కార్యాలయం నుంచి సెలెక్ట్ చేసి ఏజెన్సీలకు పంపించి వారి ద్వారా కస్టమర్లకు సత్కరించి గౌరవించమని ఆదేశాల మేరకు రాజంపేటలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ రాచూరి రాధాకృష్ణ వారి సిబ్బందితో వచ్చి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు గారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ సంస్థ ప్రారంభించి 60 సంవత్సరాల పూర్తయి దేశవ్యాప్తంగా ప్రజలకు సేవలందించడంలో ఎప్పుడు ముందుండా ఉంటున్న ఇండియన్ గ్యాస్ సిబ్బందికి యాజమాన్యానికి కృతజ్ఞతలు అలాగే ప్రజలకు మరింత దగ్గర కావడానికి ఇంకా సరళమైన సేవలందించాలని వారు కోరారు ఇన్ని వేల మందిలో నా పేరు సంస్థ సెలెక్ట్ చేయడం దానికి నేను సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు బానిసలు కావొద్దు



మదనపల్లె, మేజర్ న్యూస్ : ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ ఎస్ యూనిట్ నెహ్రూ యువ కేంద్ర గ్రామశక్తి సొసైటీ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జబీవుల్లా ఎస్.ఐ.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ ఇతర దేశాల నుండి కొంతమంది మాదక ద్రవ్యాలను దిగుమతి చేసుకొని కళాశాల యువతీ, యువకులను లక్ష్యం చేసుకొని వారిని మత్తు పదార్థాలకు బానిసలు చేస్తున్నారని వివరించారు. మాదక ద్రవలు గురించి ఎటువంటి సమాచారం తెలిసిన తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.అలాగే సుభద్ర కో-ఆర్డినేటర్ గ్రామజ్యోతి సొసైటీ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు పాత్ర కీలకమని వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనవుతూ మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని చెప్పారు. విద్యార్థులు చెడలవాట్లకి దూరంగా ఉండి మంచి ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులని బాగా చూసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ ఎన్జీవో పి.ఎస్. ఆర్గనైజేషన్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.సతీష్ బాబు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ వివిఎన్ భాస్కర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి, అధ్యాపకులు ఈశ్వర్ రెడ్డి, దర్శన్, గోపి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు




రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం మీకు తెలుసా కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం సహకారంతో ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జోనల్ సూపర్వైజర్ రమణారెడ్డి లింక్ వర్కర్ సునీల్ మాట్లాడుతూ వ్యాధి పట్ల అవగా హన కలిగి ఉండడం వల్ల హెచ్ఐవికి గురి కాకుండా చూసుకోవచ్చన్నారు హెచ్ఐవికి చికిత్స కన్నా నియంత్రణ మంచి దన్నారు ఎయిడ్స్ ఆ రక్షిత లైంగిక సంపర్గాతో కలుషితమైన సూదులు సిరం జిలు వాడకం వల్ల పరీక్షింపబడని రక్తం ద్వారా హెచ్ఐవి ఉన్న గర్భిణీ నుండి పుట్టిన బిడ్డకు సంక్రమిస్తుందని తెలిపారు అన్నమయ్య జిల్లాలో ఆగస్టు 12 నుండి నవంబర్12 వరకు 200 గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు యువత మహిళలు పొదుపు సంఘాలు కార్మికులు గ్రామ ప్రజలను ఈ ఉద్య మంలో భాగస్వామ్యం చేయాలన్నారు కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సి పాల్ శ్యామలాదేవి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చిన్న రెడ్డప్ప విద్యార్థులు పాల్గొన్నారు

# వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణకై బోయకొండకి పాదయాత్ర

## - రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ లక్ష్యం గా 25,26,27 తేదీల్లో జరిగే జరిగే బోయకొండ గంగమ్మ గుడికి పాదయాత్రను జయప్రదం చేయాలని వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్య క్షుడు పులి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ లక్ష్యంగా వాల్మీకుల రాజకీయ అభ్యున్నతికి కృషి చేయాలని ఈనెల 25, 26, 27 తేదీల్లో కర్ణాటక రాయల్పాడు నుండి మదనపల్లి, పుంగనూరు మీదుగా బోయకొండ గంగమ్మ గుడికి పాదయాత్ర చేస్తూ మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి, పుంగనూరు నియోజకవర్గ ఇంఛార్జ్ చల్లాబాబుకి, బోయకొండ గంగమ్మకి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. మంగళవారం స్థానిక మదనపల్లి వాల్మీకి సంఘం కార్యాలయం విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ ప్రధాన డిమాండ్ ఎస్టీ పునరుద్ధరణతో పాటు బోయకొండ గంగమ్మ చైర్మన్, మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్, మదనపల్లి - పుంగనూరు మున్సిపల్ చైర్మన్, మదనపల్లి మూడు మండలాలు పుంగనూరు ఆరు మండ లాలలో జడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను వాల్మీకిలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జయసింహా, మంజునాథ్, జగ దీష్, కృష్ణమూర్తి, నిర్మలమ్మ, రామకృష్ణ, నరసింహులు, నారాయణ, చలపతి పాల్గొన్నారు.

# జీవో 117 రద్దు హర్షనీయం

## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్




రాజంపేట, మేజర్ న్యూస్ వైసీపీ ప్రభుత్వ హయాంలో పాఠశాలల విద్యను అతలాకుతలం చేసిన జీవో 117ను రద్దుచేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా మంత్రి నారా లోకేష్ అని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం పార్లమెంట్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఇబ్బంది పెట్టేలా వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవో 117 విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు. వైసీపీ పాలనలో చేసిన పాపాలను ప్రక్షాళన చేస్తూ నిర్వీర్యం చేసిన విద్యా వ్యవస్థను విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గాడిన పెడుతున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి అవగాహన రాహిత్యం,అనాలోచిత నిర్ణయాలతో తరగతిలో విలీనం టీచర్ల సద్దుబాటు ప్రాథమిక స్థాయిలో 20 మందికి ఒక టీచర్ వంటి బుర్ర తక్కువ ఆలోచనలతో విద్యా వ్యవస్థ సర్వనాశనమైందని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ విమర్శించారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని,117 జిఓ రద్దు నిర్ణయం తీసుకున్న మంత్రి లోకేష్‌కు టిఎన్ఎస్ఎఫ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

# అదానీ సిమెంట్‌తో నిర్మాణం ధృడం




పీలేరు మేజర్ న్యూస్ పీలేరు మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌తో పోలిస్తే అదానీ సిమెంట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగవంతంగను దృఢంగా పూర్తవు తుందని సంస్థ ఆంధ్ర తెలంగాణ టెక్నికల్ మేనేజర్ ఏడుకొండలు తెల్పారు. స్థానిక చక్రి హెూటల్‌లో కాంట్రాక్టర్లులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అన్ని నిర్మాణాలకు అదానీ సిమెంట్ సరైన ఎంపిక అన్నారు. సిమెంట్ బలంగా వుండటంతో పాటు స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారుల నిర్మాణాలకు వాడడం వల్ల మంచి ఫలితం మన్నిక వుంటుంది అని తెలియా చేశారు. ఆంధ్ర ప్రదేశ్ సేల్స్ మేనేజర్ శ్రీనివాస్, సేల్స్ ఆఫీసర్ విద్యాసాగర్, టెక్నికల్ ఇంజనీర్ ఉమా కాంత్, కాంట్రాక్టర్లులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలసిన బత్యాల

## రైల్వేకోడూరు, రాజంపేటలోని సమస్యలను పరిష్కరించాలని, టిటిడి అటవీశాఖ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని వినతి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం అమరావతిలో మాజీ ఎమ్మెల్సీ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్‌రాయుడు కలిశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో అటవీశాఖ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజేషన్ చేయాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. టీటీడీ అటవీ శాఖలో 1980వ సంవత్సరం నుండి కార్మికులుగా పని చేస్తున్నప్పటికీ వారిని ఇంతవరకు రెగ్యులరైజేషన్ చేయలేదని వివరించారు. రైల్వేకోడూరు, రాజంపేటవర్గాలలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించి నిధులు మంజూరు చేయాలని కోరారు. అనం తరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కూడా కలిసి ఈ రెండు నియోజక వర్గాల్లో పలు ఆలయాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని వెంటనే వాటిపై విచారణ చేయించి ఆలయాల అభివృద్ధికి కృచేయాలని వివరించారు. పలు ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు., ఇందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అటవీ శాఖ కార్మిక నాయకులు ఈశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం ఇంకా టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో అగ్రస్థానానికి కృషి

## ముక్కా రూపానందరెడ్డి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి అగ్రస్థానాన్ని సాధించేంతవరకు కృషి చేస్తానని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా ముక్కరూపానందరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ప్రయత్నం ఉండేటట్లు చేస్తామని ఆయన అన్నారు. ఐదు మండలాల్లో సభ్యత్వ నమో దు అగ్ర తాంబూలంగా కృషి చేసి అధిష్టానం దృష్టికి రైల్వే కోడూరు నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా సభ్యత్వ నమోదులో కీలక పాత్ర వహించే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. గతంలో టిడిపి టిడిపి కంచుకోటగా ఉన్న రైల్వే కోడూరును పూర్వ వైభవానికి తెచ్చేంత వరకు విశ్రమించేది లేదని ఆయన అన్నారు. రైల్వేకోడూరు నియోజక వర్గంలోని ఐదు మండలాలలో అత్యధిక శాతం టిడిపి సభ్యత్వ నమోదుకు త్వరలోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో టిడిపి కేడర్‌ను విపరీతంగా పెంచి అధిష్టానం వద్దకు చేర్చ నున్నట్లు ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో టిడిపి కేడర్ కు గట్టి పట్టు ఉందని అదే కోవలో క్యాడర్ కూడా బలంగా ఉందని సభ్య త్వాన్ని విజయవంతంగా పూర్తి చేసి తనకంటూ ఒక ప్రత్యేకతను నిరూపించుకోనున్నట్లు ఆయన అన్నారు.గత ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ఆదర్శ వంత నియోజక వర్గంగా రైల్వే కోడూరును మార్చనున్నట్లు తెలిపారు. ఐదు మండలాలలో దళిత బడుగు బలహీన వర్గాల మైనార్టీల అభ్యున్నతికి పాటు పడి వారి ద్వారా భారీ టిడిపి సభ్యత్వ నమోదుకు కృషి చేసి ముఖ్యమంత్రికి అప్ప జెప్పనున్నట్లు ఆయన అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లి ముఖ్యమంత్రికి విధేయుడిగా పనిచేస్తానని ఆయన తెలియజేశారు.

# జాతీయ రహదారి (హైవే) ప్రయాణమంటే హడల్..!

నందలూరు మేజర్ న్యూస్: కడప- రేణిగుంట జాతీయ రహదారి (నేషనల్ హైవే) ప్రయాణం అంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. రహదారి మొత్తం గుంతలు గతుకుల తో ప్రయాణికులు తమ వాహనాలలో అగచాట్లు పడుతూ ఇండ్లకు చేరుతున్నారు. జాతీయ రహదారి ప్రయాణికులకు వాహన చోదకులకు దినదిన గడ్డంగా మారింది. రోడ్లపై ఉన్న గుంతలు చూస్తుంటే క్షేమంగా ఇంటికి వెళ్లేలా కనిపించడం లేదని వాహన చోదకులు అంటున్నారు. భారీ గుంతలు, ఆతుకులుతో ఈ రోడ్డు పల్లె రోడ్డు కన్నా దారుణంగా ఉన్నాయని వీటిపై జాతీయ రహదారి సంబంధించిన అధికారులు పర్యవేక్షణ చేసిన పాపాన పోలేదని అంటున్నారు. రాజంపేట మండలంలోని తాళ్లపాక అన్నమయ్య ఆర్చ్ దగ్గర ఏర్పడిన భారీ గుంతలో ఇప్పటికే చాలామంది ద్విచక్ర వాహనదారులు కింద పడిన ఘటనలో జరిగాయి. ఇప్పటికీ ఆ గుంత అలాగే ఉండడం దానిపైన రోడ్లు భవనాల శాఖ వారు కానీ, జాతీయ రహదారి సంబంధించిన అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని వాహన చోదకులు అంటున్నారు. అలాగే గుండ్లూరు చెయ్యేరు బ్రిడ్జి దగ్గర రోడ్డుకు బ్రిడ్జి మొదలయ్యే ప్రాంతంలో భారీగా కాలువ లాగా గుంతలు ఏర్పడ్డాయి, వర్షాలు పడితే ఆ గుంతలో నీళు చేరి ఉండ డంతో వాహనదారులు రోడ్డే కదా అని అతివేగంగా వెళ్లి ఆ గుంతలో పడి బండి అదుపుతప్పి బ్రిడ్జి పైన పడిన సంఘటన కూడా ఈ మధ్యకాలంలో జరిగింది అయినప్పటికీ వీటి పైన చర్యలు తీసుకొని వాటి మరమ్మతులు చేసే పనిలో హైవే వారు లేకపోవడం ఆశ్చర్యానికి లోను చేస్తుంది. వేచి చూడాలి ఈ సమస్యపై అధికారులు స్పందిస్తారో లేకా గాలికి వదిలేస్తారో వేచి చూడాలి.

# డివైడర్ మధ్యలో వ్యర్థాలు వేస్తే జరిమానా

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేలు, మేజర్‌న్యూస్ : మార్నింగ్ వాకులో భాగంగా మంగళవారం కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న డివైడర్ మధ్యలో ఉన్న కుళ్ళిన కూరగాయల వ్యర్థాలను గమనించిన ఆయన చెత్త గాని కుళ్లిన కూరగాయలు గాని వ్యర్థ పదార్థాలు వేస్తే జరిమానా విధిస్తామని ప్రధాన రహదారిపై కూరగాయల వ్యాపారస్తులను ఆయన హెచ్చరించారు. సమీపంలో కూంగాయలవ్యాపార నిర్వహిస్తున్న వారిని పిలిపించి డివైడర్ మధ్య భాగంలో వేసిన వ్యర్థాలను వారి చేతనే తొలగించారు.బద్వేల్ పట్టణంలో రోడ్డుకు మధ్య భాగంలోలో ఏర్పాటు చేసిన డివైడర్లను సుందరీకరణ లోభాగంగా కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నిధులతో లక్షల రూపాయల నిధులు వేచించి పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ఉన్న డివైడర్లు ను అద్భుతంగా ఏర్పాటు చేసి డివైడరు మధ్య విద్యుత్ కాంతులు వెలిగె విధంగా విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశామన్నారు. మున్సిపాలిటీ పరిధి లో స్వచ్ఛభారత్ అనే వినాదంతో పచ్చని చెట్లు పూల మొక్కలను ఏర్పాటు చేస్తే రహదారి అంబటి వెంబడి వ్యాపారం చేసుకుని చిరు వ్యాపారస్తులు డివైడర్ మధ్య లో కుళ్ళిపోయిన కూరగాయలు వ్యర్థాలను చెత్తను వేయడం దారుణం అన్నారు . ప్రతి ఒక్కరు పట్టణంలోని వ్యాపారస్తులు చెత్తను ఎక్కడ బడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చెత్త వాహనాలలో వెయ్యాలని ఆయన తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరుభాగస్వామమై బద్వేల్ మున్సిపాలిటీ చెత్తలేనిమునిసిపాలిటీగా అభివృద్ధి పథంలో నడిపించాలని వారికి తెలిపారు. అలా కాకుండా ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలను వేస్తే వారికి జరి మానా విధిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో విద్యుత్ దీపాలు వెలిగించకపోతే ఆందోళన చేస్తాం

## జగన్మోహన్ రెడ్డి పులివెందుల ప్రజలను వంచన చేశాడు

## కూటమి సభ్యుల డిమాండ్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పలు ఏరియాలలో విద్యుత్ దీపాలు వెలగడం లేదని మంగళవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మరియు బిజెపి రాష్ట్ర నాయకుడు వంగల శశి భూషణ్ రెడ్డి ఇతర కూటమి సభ్యులతో కలిసి పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాముడుతో పట్టణంలో విద్యుత్ దీపాలు ఎందుకు వెలగడం లేదని కారణాలు ఏమిటని వారిని ప్రశ్నించడం జరిగింది. అనంతరం కమిషనర్ వారితో మాట్లాడుతూ ప్రస్తుతం విద్యుత్ దీపాలు స్టాక్ లేదందున వారం రోజులు వ్యవధి లోపల సమస్యలు లేకుండా చూస్తానని వారికి తెలియజేశారు .అనంతరం పత్రికాముఖంగా కూటమి సభ్యులు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పులివెందుల పట్టణాన్ని అంధకారంలో ఉంచాలని, జూన్ 5 నుంచి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని పాలకవర్గం పులివెందుల ప్రజలను వేధిస్తోందని, గత ప్రభుత్వం లో 27 కోట్ల విద్యుత్ బకాయిలను. మున్సిపాలిటీ కట్టలేదని, సుందరీకరణ పేరుతో కోట్లు కొల్లగొట్టారు .త్రాగునీరు ,రోడ్లు వేయాలంటే పులివెందుల మునిసిపాలిటీకీ 200 కోట్లు అవసరం ఉందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పులివెందుల ప్రజలు వంచన చేశాడని, అర్హత లేని వారందరికీ కాంట్రాక్టు పనులు ఇచ్చి కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని, పులివెందుల పట్టణ పరిధిలో విద్యుత్ దీపాలు ఎక్కడ కూడా వెలగడం లేదని వాటి విషయంపై మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరగా వారం రోజుల వ్యవధిలోపల పూర్తి చేస్తానని తెలుపగా వారంలో విద్యుత్ దీపాలు వెలిగించకపోతే కూటమి సభ్యుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం వద్దని ఆందోళన చేస్తామని వారికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు బిజెపి రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, టిడిపి నాయకులు కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, రామచంద్రా, ఇతర టిడిపి నాయకులు కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో వచ్చిన, భూ సమస్యలు పరిష్కారం కోసమే, గ్రామసభ



సిద్ధవటం మేజర్ న్యూస్ మండలంలోని ఉప్పరపల్లె వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రంలో మంగళవారం రీసర్వే లో తలెత్తిన భూ సమస్యల పరిష్కార మార్గంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిద్ధవటం మండల తాసిల్దార్ మురాషా వలి మాట్లాడుతూ సిద్ధవటం మండలంలో 18 రెవెన్యూ గ్రామాలలో నాలుగు గ్రామాలైన ఎస్ రాజంపేట మందపల్లె జంగాలపల్లె శాఖరాజు పల్లె రెవెన్యూ గ్రామాలలో గత ప్రభుత్వంలో రీ సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నాలుగు గ్రామాలలో రీ సర్వేలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ముఖ్యంగా నాలుగు అంశాలపై అర్జీలను తీసుకోవడం జరుగుతుందని ప్రతి అర్జీకి రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రతి అర్జీని కంప్యూటర్లలో నిక్షిప్తం చేసి ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామన్నారు గ్రామ సర్వేయర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ పట్టాదారుని పేరు, జాయింట్ ఎల్ పి ఎం, ఏరియా విస్తీర్ణం, భాగ పరిష్కారాల లాంటి సమస్యలను పరిష్కార మార్గం చూపిస్తామన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్వో శివశంకర్ పంచాయతీ సెక్రెటరీ సంధ్య రైతులు ప్రజలు పాల్గొన్నారు

# ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి



కేవీ పల్లి మేజర్ న్యూస్ కంభంవారి పల్లె మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును అన్నమయ్య జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అధికారిణి డాక్టర్ ఉషశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను, మందుల నిల్వలను పరిశీలించారు. వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో కేంద్రం సాధించిన ప్రగతిని సమీక్షించారు. వ్యాక్సిన్లను నిల్వ ఉంచిన తీరును, రోగుల వార్డును, కాన్పుల గదిని పరిశీలించి తగు సూచనలు అందజేశారు. అనంతరం వైద్యాధికారిణి డాక్టర్ రేష్మ మరియు సిబ్బందితో మాట్లాడుతూ గర్భవతులను వీలైనంత త్వరగా గుర్తించి, హైరిస్క్ గర్భవతుల నమోదు శాతాన్ని పెంచాలన్నారు. ప్రతి నెల 9వ తారీకు నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు పరచి, గర్భవతులకు మరింత నాణ్యమైన సేవలు అందజేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గిరిధర్ రెడ్డి, సూపర్వైజర్ పురుషోత్తం, సిబ్బంది రమణి, కవిత, స్వర్ణలత, భానుప్రియ మరియు గిరిబాబు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు :ఎస్సై



సిద్ధవటం మేజర్ న్యూస్ మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో మండల ఎస్సై చిరంజీవి మంగళవారం మాట్లాడుతూ మండల పరిధి లో, ఇసుక అక్రమ రవాణా, ఎర్ర చందనం, జూదం మత్తు పదార్థాలు మట్కా వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్య తప్పవని ఆయన హెచ్చరించారు మండల పరిధిలో పెన్నా పరివాహపల్లె ప్రాంతాలు వెలుగుపల్లె, దేగనవారిపల్లి, వంతాటి పల్లె, ఎస్ రాజంపేట ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి రాత్రి వేళలో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామని ఎర్రచందనం అక్రమ రవాణా పాల్పడితే చట్టరిత్య చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు రాఘవరాజుపురం నందు సింగం ఫ్యాషన్స్ అధినేతలు,అన్నదమ్ములు, లక్ష్మీ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి వారి ఇరువురి వివాహ రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు

# తంబళ్లపల్లెలో సదరం క్యాంపు ఏర్పాటు హర్షనీయం

### మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య



తంబళ్లపల్లె మేజర్ న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో కొన్నాళ్లుగా సదరం క్యాంపు నిలిచి పోయింది. దీంతో జిల్లా సరిహద్దులోని తంబళ్లపల్లె సిహెచ్ సి పరిధిలో వందలాది మంది సదరం క్యాంపు కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూశారు. ఈ సమస్య పై మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య కలెక్టర్, జిల్లా ఉన్నత వైద్యాధికారులు, అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేల కు స్పందించిన ప్రభుత్వం సదరం క్యాంప్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మంగళవారం తంబళ్లపల్లె సిహెచ్‌సిలో క్యాంపు నిర్వహణకు ఆర్థోపెడిక్ జ్ఞానేశ్వర్ రాకతో స్థానిక రోగులు హర్షం వ్యక్తం చేస్తూ మెడికల్ ఆఫీసర్ కృషిని కొనియాడారు. ఉదయం డాక్టర్ జ్ఞానేశ్వర్ సుమారు 20 మంది రోగులను పరీక్షించి వారికి సంబంధిత వ్యాధులకు చెందిన సర్టిఫికెట్ల మంజూరుకు సహక రిస్తానని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు, టిడిపి నాయకులు, సదరం క్యాంప్ రోగులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి వంద శాతం గృహాలు నిర్మాణం పూర్తి



తంబళ్లపల్లె మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలంలో అసం పూర్తిగా ఉన్న లేఔట్లు నిర్మాణంలో ఉన్న పక్కా గృహాలు డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని స్పెషల్ ఆఫీసర్ నాగరాజు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపేంద్ర రెడ్డితో కలసి మండలంలోని పక్కా గృహాల నిర్మాణాలపై పంచాయతీల వారీగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అడిగి తెలుసుకున్నారు. మండలంలో అసం పూర్తిగా ఉన్న పక్కా గృహాలు నిర్మాణాలకు గల సమస్యలను లబ్ధిదారుల ను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. లేఅవుట్లలో రోడ్లు సౌకర్యాలు, మురికి నీటి కాలువలు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై సంబం ధిత శాఖల అధికారులు చొరవ చూపాలని సూచించారు. లబ్ధిదారుల కు స్థానికంగా గల సమస్యలపై దృష్టి సారించి పనులు వేగవంతం చేసి డిసెంబర్ 31 లోగా 100% పక్కా గృహాల నిర్మాణాలు పూర్తి కావాలని హెచ్చరించారు. ఈ సమీక్షలో ఈ ఓ ఆర్ డి దిలీప్ కుమార్ నాయక్, ఏవో థామస్ రాజా, పిఆర్‌పి ఈ హరినాథ్, హౌసింగ్ ఏఈ సుజాత, మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# వరి పంటపై అడవి పందులు బీభత్సవం



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం పెదినేని కాల్వ గ్రామపంచాయతీ బత్రాజు గారి పల్లి నందు కౌలు రైతు మహేశ్వరాజు వరి పంటను సోమవారం రాత్రి సమయంలో అడవి పందులు గుంపుగా వచ్చి వరి పంట ను నాశనం చేశాయని ఆవేదన వ్యక్తం చేశాడు. అలాగే అడవి పందులు భారీ నుండి అడవి శాఖ అధికారులు రక్షణ కల్పించాలని లేనిచో అడవి పందుల వలన అధికంగా పంట నష్టం వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.

# బాణసంచా అధిక ధరలకు అమ్మకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి నరసింహ



రాజంపేట మేజర్ న్యూస్ ఎస్.ఎఫ్.ఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి తన కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ పట్టణంలో రానున్న దీపావళి పండుగను దృష్టిలో పెట్టుకొని రాజంపేటలో ఎమ్మార్పీ రెట్లు అధికంగా వేసుకొని వాటిలో ఇంత పర్సెంట్ ఇచ్చాము అని ఎట్టు వంటి బిల్లు కూడా ఇవ్వకుండా యాజమాన్యలు ఇస్తానుసరంగా అమ్ముతున్నారు. కావున రాజంపేటలో మాత్రం ప్రతి సంవత్సరం అధికరేట్లకు అమ్ముతున్నారు. క్రాకర్స్ దుకాణదారులు ప్రతి ఒక్కరికి ఉచితంగా క్రాకర్స్ ఇచ్చి ముడుపులు ఇచ్చి అధిక ధరలకు సామాన్యులకు మాత్రమే అమ్ముతున్నారు. కలెక్టర్, సబ్ కలెక్టర్ జోక్యం చేసుకొని అధిక ధరలకు అమ్మ కూడదంటే పోలీస్ డిపార్ట్మెంట్‌కి గాని, మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ గాని, ఫైర్ డిపార్ట్మెంట్ గాని, బలమైన ఆదేశాలను జారీ చేయాలని కోరుతున్నాం. అలా చేయకపోతే సామాన్యులు ఇబ్బంది పడుతున్నారే తప్ప ధనవంతులు ఇబ్బందిపడడం లేదని అన్నారు. ప్రతి ఒక్కరికీ అనుకూలమైన ధరలకు అమ్మకాలు వుండాలి.ఎలా లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తాము అన్నారు.

# క్వార్టర్స్‌లోకి వెళ్లే దారి అధ్వానం



అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బందికి అక్కడ నివాసం ఉండేందుకు ఏర్పాటు చేసిన క్వార్టర్స్ పూర్తిగా దెబ్బతినిపోవడం జరిగింది ఇప్పటికీ కొంతమంది వైద్య సిబ్బంది అక్కడ క్వార్టర్స్‌లోనే నివాసం ఉండడం జరుగుతున్నది ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిధులు మంజూరు చేసి కొత్తగా నిర్మించిన ఆరోగ్య కేంద్రం కూడా అక్కడే ఉండడం ఆరోగ్య శాఖకు సంబంధించిన మరో బిల్డింగ్ కూడా కొత్తగా అక్కడ ఏర్పాటు చేయడం మంచి పరిణా మమే అయినప్పటికీ ప్రస్తుతం ఆ ప్రాంతానికి వైద్యఆరోగ్య సిబ్బంది వెళ్లవలసిన పరిస్థితి కోటర్స్‌లో నివాసముంటున్న వారు కూడా ప్రతినిత్యం అక్కడికి వస్తువు పోతూ ఉండాలి అలాంటి ప్రదేశంలో ఉన్నా రోడ్డు దారి అసౌకర్యంగా ఉందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాజకీయ నాయకులు మండల స్థాయి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో పక్కా రోడ్డు నిర్మించాలని అక్కడ నివాసం ఉంటున్న వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# నేత్రదానం ప్రోత్సహించి - అంధరహిత సమాజం నిర్మిద్దాం

## ఆర్ డి ఓ అన్నపూర్ణ ప్రత్యూష భాను శ్రీ

## నూతన భవన నిర్మాణం కొరకు రూ. 5757లు విద్యార్థుల విరాళం






పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లి గ్రామ పంచాయతీ లో ఈ మధ్య కాలంలో మరణించిన వారి నేత్రాలు దానం చేసిన కుటుంబ సభ్యులకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి విచ్చేసిన ఆర్‌డిఓ అన్నపూర్ణ ప్రత్యూష భాను శ్రీ, గ్రామ సర్పంచ్ మౌనిక,ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీటీసీ వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కమలనాథ శర్మ, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుల చేతుల మీదుగా నేత్రదాతల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి, దుశ్శాలువాలతో, సత్కరించి, అభినందనలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేత్రదానం యొక్క ఆవశ్యకతను వివరించారు. నేత్రదానం పై అపోహలు వీడి నేత్రదానాన్ని ప్రోత్సహించి, అంధ రహిత సమాజం కోసం పాటు పడటం మనందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నూతన భవన నిర్మాణం కొరకు**
**విద్యార్థుల విరాళం 5757 రూపాయలు**

స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం చేపడుతున్న విషయం తెలుసుకున్న నల్లపురెడ్డి పల్లి పాఠశాల విద్యార్థులు 5757 రూపాయలు మొత్తాన్ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారికి కి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆటో కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలి

## జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి




కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: కార్మికుల సమస్యల పైన ఐక్యంగా ఆటో కార్మికులు ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్. నాగ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అను బంధం కడప నగర సమితి ఆధ్వర్యంలో కడప నగరంలో పాత రిమ్స్ ఆటో స్టాండ్ కార్మికులకు ఐడెంటి కార్డ్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా నాగసుబ్బారెడ్డి, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే మద్దిలేటి లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో కార్మికుల సమస్యలపై కార్మికులందరూ సంఘటి తంగా ఉద్యమిం చాలని వారు పిలుపు నిచ్చారు. ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల ను పోలీసులు ఈ చలానాల పేరుతో వేధిస్తున్నారని ఈ చలానాలను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న నిరంతర సమ స్యలపై, పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలపై ఏఐటీ యూసీ అండతో ఉద్యమించాలన్నారు. నిత్యవసర ధరల పెంపుదల, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుకు వ్యతిరేకంగా జరుగు ప్రజా పోరాటలలో కూడా భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబం ధం కడప నగర అధ్యక్ష కార్యద ర్శులు. పుల్లయ్య. ఆవుల నారా యణ, నాయకులు పి.అంకుశం, పాత రిమ్స్ ఆటో స్టాండ్ నాయ కులు నారాయణస్వామి, శివకృష్ణ, శంఖర్ నాయక్, రవి నాయక్, చంద్ర, లాడెన్,ఎస్.జిలాని బాషా,రాము, శివమల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడి పై నిరంతర పోరాటమే లక్ష్యం

## రాష్ట్ర కార్యదర్శి సతీష్




కడప సిటి, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడి పై నిరంతర పోరాటం చేయడమే తమ పార్టీ లక్ష్యమని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ సి పి ఐ) రాష్ట్ర కార్యదర్శి సతీష్ అన్నారు మంగళవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి శేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు 1934 లో లేబర్ స్వరాజ్ పార్టీగా తమ పార్టీ ఆవిర్భవించిందన్నారు సిపిఐ నుంచి వైదొలగిన తర్వాత ఆర్ సి పి ఐ పార్టీ గా పేరు మార్చడం జరిగిందని చెప్పారు నేటికీ 90 సంవత్సరాలు పూర్తి చేసుకుందని చెప్పారు పాలక వర్గాలు సంక్షేమ పథకాల వెనుక ప్రజలను దోపిడి చేస్తున్నాయని ఆరోపించారు పథకాలు ఆశ చూపి ప్రజలను బిక్షగాళ్ళుగా తయారు చేస్తున్నా యని చెప్పారు దేశ సంపద కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఉందని, ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లు ధన వంతులకు, భూస్వాములకు కాపలా కుక్కల్లా వ్యవహ రిస్తున్నారని ధ్వజమెత్తారు ఈ దేశంలో ఆర్థిక సమానత్వం రానిదే దేశం అభివృద్ధి చెందదని, దేశాన్ని అవినీతి పరుల చేతుల్లోంచి విడిపించా లని పిలుపు నిచ్చారు జిల్లా కార్యదర్శి శేఖర్ మాట్లా డుతూ తమ పార్టీ జిల్లా, రాష్ట్ర, దేశ సమస్యలపై ఉద్యమం చేస్తుందని చెప్పారు చంద్రబాబు గత 14 సంవత్సరాలు ముఖ్య మంత్రి గా పనిచేసి ఎలాంటి అభివృద్ధి చేయక పోగా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని చెప్పారు. పాలకుల అవినీతి అక్రమాలే ప్రజలకు శాపా లు గా మారుతున్నాయని విరుచు కుపడ్డారు చంద్రబాబు సూపర్ సిక్స్ పేరు చెప్పి ప్రజలను మోసం చేశాడని చెప్పారు ప్రధాని నరేంద్ర మోడీ మూడు సార్లు ప్రధాని అయిన ప్పటికీ దేశ ప్రజలకు ఒరిగిందేమీ లేదని మండిపడ్డారు సనాతన ధర్మం పేరుతో దేశాన్ని విచ్చిన్నం చేస్తున్నారని మండి పడ్డారు సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ అధికారంలోకి ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా ప్రజల అభివృద్ధి శూన్యమని చెప్పారు ప్రతి పక్ష పార్టీలు బలంగా పని చేసి ప్రభుత్వాల మెడలు వంచాలని చెప్పారు నారా లోకేష్ కు రెడ్ బుక్ పట్టుకొనే అర్హత, హక్కు లేదని చెప్పారు వారు దానిని ఎల్లో బుక్ గా మార్చుకోవాలని డిమాండ్ చేశారు అధికారం ఉన్నా, లేకున్నా ప్రజలకోసం పని చేసేది కమ్యూనిస్టు పార్టీలేనని స్పష్టం చేశారు ఈ సమావేశంలో జిల్లా నాయకురాలు సుగుణమ్మ, యూత్ ఫెడరేషన్ నాయకులు అరుణ్ కుమార్,కమిటీ సభ్యులు ఎం. శ్రీనివాసులు, ఎ.ఓబులేసు, భాస్కర్, ప్రసాద్, నరసింహ్ములు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ముద్దాడిని వీరుడు అష్ఫాకుల్లా ఖాన్

## ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి



పులివెందుల, మేజర్ న్యూస్ : ఓ నా మాతృదేశమా సదా నీకు సేవ చేస్తూనే వుంటాను ఉరిశిక్ష పడినా,జన్మఖైదు విధించినా, బేడీల దరువుతో నీనామ స్మరణ చేస్తూనే వుంటాను..అంటూ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ముద్దాడిని వీరుడు.. లిఅష్ఫాకుల్లా ఖాన్‌లి అని జిల్లా పరిషత్తు ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి కొనియాడారు. జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల , ఇస్లాంపురం పులివెందుల నందు ఏర్పాటు చేసిన అష్ఫాకుల్లా ఖాన్ జయంతి సభలో ఆయన చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ..“నా దేశ సోదరులారా.. మీరు మొదట భారతీయులు. ఆ తర్వాతే వివిధ మతాలవారు.మీరే మతం వారైనప్పటికీ పరస్పరం కలహించుకోకండి. ఐకమత్యంతో ఆంగ్లేయులను ఎదిరించండి. దేశ విముక్తే మన లక్ష్యం కావాలని దేశ ప్రజలను స్వాతంత్ర్యం కోసం ఏకం చేసిన గొప్ప దేశభక్తుడు అష్ఫాఖుల్లా ఖాన్ అని తను భరతమాత స్వేచ్ఛ కోసం లిసర్దార్ భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లలి కంటే నాలుగు సంవత్స రాల ముందే ఉరిశిక్షపడిన త్యాగ ఘనుడని భారతదేశాన్ని వీలయినంత త్వరగా పరాయి పాలన నుండి విముక్తము చేయాలన్న తపనతో, అతివాద ఉద్యమకారులతో చేరి ఈ సమయములోనే ఈయనకు షాజహాన్‌పూర్ కు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు రాంప్రసాద్ బిస్మిల్‌తో పరిచయం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు సనావుల్లా, అబ్దుల్ లతీఫ్, నరసింహాలు, ఫిర్దోస్ జహాన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నకాస్ కభరస్థ కాలువలో పూడికతీత పనులను పరిశీలించిన టీడీపీ యువ నాయకుడు బి.అబ్దుల్లా



కడప,మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో కడప నగరంలో వర్షాలు కురుస్తుండడంతో ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆదేశాల మేరకు కడప నగరంలోని నకాస్ కబరస్తా డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి వర్షపు నీరు డ్రైనేజీ నీరు వెళ్లేందుకు కార్పొరేషన్ అధికారులతో కలిసి తొలగించడం జరిగిందని టిడిపి నాయకులు అబ్దుల్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆదేశానుసారం కడపలో గత కొద్ది రోజులుగా తుఫాన్ వలన నకాష్ లోని కభరస్థకు పోయే ప్రజల కు డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకుపోయినందున కార్పొరేషన్ సిబ్బందితో తీసివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో రాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాగింగ్ పై అవగాహన

### ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం భాష

కడప మేజర్ న్యూస్ : ఎస్ కే ఆర్, ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆంటీ రాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాషా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా స్థానిక మహిళా పోలీసు స్టేషన్ నుండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణారెడ్డి , ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజు, మహిళా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాంత , ఇతర పోలీసులు సహదేవరెడ్డి మరియు షామిలీ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని, భౌతికంగా లేదా మానసికంగా లేదా వేరే ఇతర మాటల ద్వారా ఒక విద్యార్థి మరొక విద్యార్థిని బాధ పెట్టడం, హింస పెట్టడం రాగింగ్ గా పరిగణించబడుతుంది. కావున విద్యార్థులు ర్యాగింగ్ చేయడము చట్టరీత్యా నేరము, ర్యాగింగ్ చేసినటువంటి విద్యార్థులను కఠినంగా శిక్షించడం జరుగుతుంది. కావున ఏ విద్యార్థి కూడా ఇలాంటి హింసాత్మక చర్యలకు పాటుపడకుండా, విద్య పైన దృష్టి పెట్టి తమ భవిష్యత్తుకు మంచి పునాది వేసుకోవాలని కోరడం జరిగింది. మహిళలకు రక్షణ కల్పించడానికి మహిళా పోలీస్ స్టేషన్ యొక్క తమ సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉంటారని కావున మహిళలకు ముఖ్యంగా కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది జరిగిన తమ సహాయాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్ అధికారి రాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో మానవ అక్రమ రవాణా ఎక్కువగా నిర్వహించబడుతున్నదని, శరీర అవయవాల కోసము మరియు ఇతర అవసరాల కోసం మానవులను అక్రమంగా ప్రవాణా చేసి డబ్బును సంపాదిస్తున్నారని, ముఖ్యంగా చిన్నపిల్లలు, మహిళలు అక్రమ రవాణాకు గురవుతున్నారని, కావున మహిళా విద్యార్థుల అంతా జాగ్రత్తగా నడుచుకోవాలని, అవసరం ఉన్నంతవరకే సెల్ ఫోన్లను ఉపయోగించాలని, పరిచయం లేని వ్యక్తులతో ఎలాంటి సంబంధ బాంధవ్యాలు కలిగి ఉండకూడదని, కొత్త వ్యక్తులతో చాటింగ్ గాని, స్నేహం కానీ చేయవద్దని, మొబైల్ వాడకము తగ్గించి, పుస్తకాల మీద దృష్టి పెట్టాలని,



ప్రతి ఒక్కరూ ఆక్స్ఫర్డ్ డిక్షనరీ ని కొని తమ సబ్జెక్టుకు సంబంధించినటువంటి పరిజ్ఞానాన్ని అందించే నూతన పదాలను తెలుసుకోవాలని, తద్వారా భవిష్యత్తుకు పునాది వేసుకోవచ్చు అని తెలియజేశారు. మహిళా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాంత మాట్లాడుతూ మహిళల రక్షణకు సంబంధించినటువంటి టోల్ ఫ్రీ నెంబర్లను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని, పిల్లలకి, మహిళలకి ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు దగ్గర్లోని పోలీస్ స్టేషన్ సంప్రదించడం కానీ లేదా టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. మహిళల రక్షణ కోసము పట్టణంలోని తమ మహిళా పోలీస్ కార్యాలయము ఎల్లవేళలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని కావున తమ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని కోరడం జరిగింది. అత్యవసర సమయంలో సహాయం పొందడానికి ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్లను వివరించడం జరిగింది. అత్యవసర సహాయము కోసము 100, 112,181,1090 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని, ఈ నెంబర్లను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని కోరడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తో పాటు మహిళా పోలీస్ స్టేషన్ పోలీస్ సి ఐ కృష్ణారెడ్డి రాజు, ఎస్సై శాంతా ,యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి , డాక్టర్ పి. శచీదేవి, డాక్టర్ గురు మోహన్ రెడ్డి, నాగవేణి విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### సీఐ షేక్ రోషన్, ఎస్ ఐ ప్రతాప్ రెడ్డి,




కమలాపురం మేజర్ న్యూస్ : ప్రపంచ విజ్ఞాన సంపాదన మీ లక్ష్యంగా ఉండాలని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కమలాపురం సీఐ రోషన్ తెలిపారు భారత ప్రభుత్వము క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర కడప శాఖ ఆదేశాల మేరకు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "మాదక ద్రవ్యాల నిర్మూలన" పైన కమలాపురం డిగ్రీ కాలేజ్ నందు అవగాహన సదస్సు జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సీఐ రోషన్ , ఎస్ ఐ, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు .అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రపంచ జ్ఞానాన్ని సంపాదించి, వారు విజ్ఞానమయమైన, ప్రకాశవంతమైన భవిష్యత్తు దిశగా పయనించాలని సూచించారు. వ్యక్తిత్వానికి ఉపయోగపడే పాజిటివ్ థింకింగ్ అలవర్చుకో వాలన్నారు గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు దరిచేరితే కనీసం మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా తప్పదని విద్యార్థులకు గుర్తు చేశారు. యువత మత్తు పదార్థాల వలన జరిగే తీవ్ర దుష్ప్రభావాలను తెలుసుకొని వాటి నిర్మూలనలో తమ పాత్రను గుర్తించి, సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. విద్య క్రమశిక్షణతో సాగించినప్పుడు మాత్రమే, అది ఉన్నత స్థితికి తీసుకెళ్తుందని తెలిపారు, మత్తు పదార్థాలు వ్యక్తుల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా శారీరక మరియు మానసిక రుగ్మతలకు దారి తీస్తాయని, అలాంటి వ్యక్తులను సమాజం ఎలా తోసిపుచ్చుతుందో వివరిస్తూ, మత్తు అలవాట్లకు దూరంగా ఉండమని యువతకు సూచనలు ఇచ్చారు. ఎన్జీవోలు నెలరోజులుగా మాదకద్రవ్యాల నిర్మూలనకు కోసం కడప జిల్లా మొత్తం అవగాహన కార్యక్రమాలు నిహిస్తున్నారు.. సరదా కోసం, లేదా తాత్కాలిక ఆనందం కోసం జీవితాన్ని ధ్వంసం చేసుకోవద్దని విద్యార్థులకు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెూమియోపతి డాక్టర్ షాకీర్ హుస్సేన్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, మదర్ తెరిసా సేవ సమితి ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్ , పరీక్ష నియంత్రణ ఆధికారి డాక్టర్ కృష్ణా, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మయ్య,అయ్యవారు,అశోక్ కుమార్, మాలకొండయ్య, జిల్లా డి-అడిక్షన్ సెంటర్ (డి డి ఏ సి)సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



లింగాల మేజర్‌న్యూస్ : లింగాలలో ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతల సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ కు అందజేయాలి అని ఎవ్వరికైనా మలేరియా నిర్ధారణ అయితే వెంటనే చికత్స అందించి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేసి గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయడం జరుగుతుంది అని సిద్దయ్య అన్నారు. సి. హెచ్. ఓ. శివరాం మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమకాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని శివరాం అన్నారు. ఈ కార్యకమములో పి. హెచ్. ఎన్. కుసుమ కుమారి సూపర్ వైజార్. హషియా బేగం, ఆశా కార్యకర్తలు శివ నారాయణమ్మ, చంద్రకళ మొదలగు వారు పాల్గొన్నారు.

# డెత్ సర్టిఫికెట్ సృష్టించారు

### నా భూమిని స్వాహా చేశారు

### బాధితుడు వృద్ధుడు భూమిరెడ్డి చిన్ననాగిరెడ్డి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : నేను బ్రతికే ఉన్నాను అయినా నేను మృతి చెందినట్లుగా డెత్ సర్టిఫికెట్ను సృష్టించి నా భూమిని బోర్ రెడ్డి శివ శంకర్ రెడ్డి అనే వ్యక్తి ఆన్లైన్ లో తన పేరుపైన నమోదు చేసుకున్నారని బాధితుడు వృద్ధుడు భూమిరెడ్డి చిన్న నాగిరెడ్డి వాపోయారు. మంగళవారం యర్రగుంట్ల పట్టణంలోని తన కుమారుడైన బాల నాగిరెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు చిన్న నాగిరెడ్డి మాట్లాడుతూ ముద్దనూరు మండల పరిధి లోని చిన్న దుద్యాల గ్రామానికి చెందిన సర్వే నెంబరు 116/1, 116/9 లలో ఉండే 6 ఎకరాల భూమి ఉందన్నారు. నాకు ముగ్గురు కుమారులు కలరని అన్నారు. అదే గ్రామానికి చెందిన బోర్ రెడ్డి శివ శంకర్ రెడ్డి అనే వ్యక్తి నేను చనిపోయినట్లు మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి, దాని ఆధారంగా చేసుకొని నా భూమిని అతను ఆన్లైన్ లో నమోదు చేసుకున్నాడని వాపోయారు. ఈ విషయంపై పలుమార్లు జిల్లా కలెక్టర్ , జమ్మలమడుగు ఆర్డీఓ, ముద్దనూరు తహసిల్దార్, ముద్దనూరు పోలీస్ స్టేషన్ లలో అధికారులను సంప్రదించామన్నారు ఇంతవరకు మాకు న్యాయం జరగలేదన్నారు. ముద్దనూరు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో బోర్ రెడ్డి శివ శంకర్ రెడ్డి రైటర్ గా పనిచేస్తు దీనికి ఒడి కట్టారని ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల ముద్దనూరు మండలంలోని భూ సర్వే నెంబర్ల అవకతవకల వ్యవహారంలో అప్పటి జిల్లా కలెక్టర్ లో లోతేటి శివశంకర్ జరిపిన విచారణలో ఇతను కీలక పాత్ర పోషించారని విచారణలో తేలిందని ఆయన అన్నారు ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి తమకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

### వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి వారి సిబ్బంది





కలసపాడు మేజర్‌న్యూస్: మంగళవారం కలసపాడు మండలంలోని పుల్లారెడ్డి పల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎస్ జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ రైతులకు వరి పంట యాజమాన్యంలో సూచనలు ఇవ్వడం జరిగినది, వరి పంట పొట్ట దశలో ఉన్నది కనుక, వర్షాలు పడడం వలన మాని పండు లేదా కాటుక తెగులు నివారణకు హెక్సాకొనజోల్ 2 ఎం.ఎల్ లీటర్ నీటికి లేదా ప్రోపికొనజోల్ 1 ఎం.ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకొనవలెను. వ్యవసాయ అధికారి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డీ పావని, ఏపీ. సి. ఎన్. ఎఫ్ సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగికి స్ఫూర్తి పురస్కారం




కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి పాలకొలను వెంకటరమణారెడ్డి కి స్ఫూర్తి పురస్కారం లభించింది. పదిహేడేళ్లు దేశ సైన్యంలో సైనికుడిగా సేవలందించటమే గాక, వివేకానంద ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నటం వల్ల వివేకానంద ఫౌండేషన్ సంస్థ వెంకట రమణారెడ్డి కి ప్రశంసాపత్రం , జ్ఞాపిక, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు పొలంలో, సైనికుడు సరిహద్దులో ఉండటం వల్లే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు.. రైతుల్ని, సైనికుల్ని గౌరవించటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. పురస్కారం అందించినందుకు సంస్థ కు వెంకటరమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి రైతు పొలం పిలుస్తున్న కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి,



కమలాపురం, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సరస్వతి మంగళవారం మండల పరిధిలోని కోగటం, సంబటూరు గ్రామాల లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు మినుము, వేరుశెనగ మరియు వరి పంటలలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగిందని తెలిపారు. అధిక వర్షాలకు రైతులు వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పొలాలలో అధికంగా ఉన్న మురుగు నీటిని తీసివేయాలి. కోత దశలో ఉన్న వరి పొలాలలో పడిపోయిన కుదుళ్లను నిలబెట్టి గుంపులుగా కట్టి, గింజలు మొలకెత్తకుండా మరియు రంగు మారకుండా 50 గ్రాముల ఉప్పును లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అధిక తేమ వలన తెగుళ్లు మరియు పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున, వరిలో పాము పొడ తెగులు నివారణకు హెక్సా కేనజోల్ 2 మిల్లీలు లేదా ప్రొపకెనజోల్ 1 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మరియు అగ్గి తెగులు తట్టుకోలేని రకాలు బీపీటీ 5204, జ జి ఎల్ 384 రకాలు సాగు చేసే రైతులు వర్షాలు ఆగిన తర్వాత ట్రైసైక్లోజల్ 0.6 జి ఆర్ లేదా ఐసో ప్రో తయోలిన్ 1.5 ఎం ఎల్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. మినుము పెసర సాగు చేసే రైతులు, పొలాలలో నిల్వ ఉన్న నీటిని బయటకు తీసివేయాలి, వేరు కుళ్ళు తెగులు మరియు ఆకు మచ్చ తెగులు నివారించడానికి హెక్సకేనజోల్ 2 ఎం ఎల్ లేదా ప్రాపి కెనజోల్ 1 ఎం ఎల్ లీటరు మరియు 19:19:19, 10 ఎం ఎల్ నీటికి కలిపి పిచికారి చేయాలి. మరియు ఇనుము దాతు నివారణకు మరియు పంట కోలుకోవడానికి ఫెర్రస్ సల్ఫేట్ ఏ5 జి ఆర్ , సిట్రిక్ యాసిడ్ఏ0.5 జి ఆర్ మరియు యూరియా 20 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. రైతులతో కలిసి వరి,కంది పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. వరిలో కాండం తొలిచిపురుగు నివారణకు ఫ్లూ బిండమైడ్ 39.35% %ూజ% 20 ఎం ఎల్ ఒక ఎకరాకు లేదా ఫ్లూ బెండమైడ్ 20% డబ్ల్యూ జి 125 జి ఆర్ ఒక ఎకరాకు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది,మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్స్

### డాక్టర్ ప్రిన్సిపాల్ వి. సలీం భాష




కడప, మేజర్‌న్యూస్ : ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కేఆర్ ప్రభుత్వ మహిళ కళాశాలలో ఈరోజు అర్థశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా గారు తెలియజేశారు. కళాశాలలోని అర్థశాస్త్ర విభాగము సెప్టెంబర్ 13వ తేదీన 30 రోజుల సర్టిఫికెట్ కోర్సును డిజిటల్ లిటరసీ నందు ప్రారంభించడం జరిగినది. ఈరోజు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించి సర్టిఫికెట్ కోర్సులో నమోదు చేసుకున్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ ను ప్రిన్సిపల్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గారి మాట్లాడుతూ తమ కళాశాలలోని విభాగాలు ఆధ్వర్యంలో మా విద్యార్థులకు అకాడమిక్ సబ్జెక్టులతో పాటు అదనంగా సర్టిఫికెట్ కోర్సులను కూడా నిర్వహించి విద్యార్థుల యొక్క భవిష్యత్తు కోసము తమ వంతు కృషి చేస్తున్నారని అధ్యాపకులను అభినందించారు. డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి డిజిటల్ లిటరసీ కోర్స్ యొక్క సిలబస్ గురించి, దాని ప్రాధాన్యత గురించి వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగి ఉండి డిజిటల్ అక్షరాస్యతపై పట్టు సాధించాలని ప్రస్తుత ప్రపంచంలో సాధారణ డిగ్రీ తో పాటు అదనంగా డిజిటల్ పరిజ్ఞానాన్ని కలిగి ఉండడం వల్ల భవిష్యత్తులో డిజిటల్ మార్కెటింగ్ లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, సోషల్ మీడియా గురించి అవగాహన కలిగి ఉండడం వల్ల ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉండవచ్చు అని తెలియజేశారు. డాక్టర్ గురు మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిఏ విద్యార్థులకు మొదటి సంవత్సరము నుంచి తరగతి గదిలో పాఠ్యాంశాలతో పాటు, డిజిటల్ పరిజ్ఞానాన్ని అందిస్తున్నామని, తమ విద్యార్థులు ఈ డిజిటల్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం ద్వారా సొంతంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తున్నారని తెలియజేశారు. స్టడీ ప్రాజెక్టులు, ఇంటర్న్ షిప్ ప్రాజెక్టులు తమ విద్యార్థులు సొంతంగా తమ మొబైల్ ద్వారా, కంప్యూటర్ ద్వారా చక్కగా ప్రజెంట్ చేయగలుగుతున్నారని తెలియజేశారు. ఈ పరిజ్ఞానం వల్ల బిఏ విద్యార్థులు భవిష్యత్తులో సులభంగా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

# 24న పెన్షన్,జిపీఎఫ్ అదాలత్

### పెన్షన్, జి పీ ఎఫ్ సమస్యలను పరిష్కరించుకోండి

### ఉపసంచాలకులు, జిల్లా ఖజానాశాఖ ఎమ్.ఎస్. వెంకటేశ్వర్లు

కడప, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు సంబంధించి జిపీఎఫ్, పెన్షన్ సమస్యల పరిష్కారానికై ఈ నెల24న ఉదయం 10 గంటలకు స్థానిక కలెక్టరేట్ కార్యాలయములోని సభాభవనం నందు పెన్షన్,జిపీఎఫ్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఖజానాశాఖ, ఉపసంచాలకులు ఎమ్ .ఎస్. వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ అకౌంట్ జనరల్ విజయవాడ, సంచాలకులు, రాష్ట్ర ఖజానా శాఖా, విజయవాడ వారి సంయుక్త ఆధ్వర్యములో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు హాజరై వారికి సంబంధించిన పెన్షన్, జిపీ ఎఫ్ లలో ఏవైనా సమస్యలు తెలియచేయాలని, వారి సమస్యలను అక్కడికక్కడే సత్వరమే పరిష్కరిస్తారన్నారు. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకుని అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు, ఉద్యోగులు, పెన్షనర్ల సంఘాల నాయకులు పాల్గొని తమ సమస్యలను తక్షణమే పరిష్మారిం చుకోగలరని , జిల్లా ఖజానా శాఖ డిడి ఆ ప్రకటనలో తెలిపారు.